




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 03 | అక్టోబర్ | 2023 | పేజీలు : 16


## జాతిపితకు మంత్రి పువ్వాడ ఘన నివాళి

**ఖమ్మం, అక్టోబర్ 2(మనం బ్యూరో) :** భారత జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం త్రీ టౌన్ గాంధీ చౌక్ నందు గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజల స్వేచ్ఛా వాయువుల కోసం గాంధీజీ చేసిన అలుపెరగని పోరాటం ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు. అహింసా మార్గంలో దేన్నైనా జయించవచ్చని నిరూపించిన గాంధేయ మార్గంలోనే కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యకాంక్షకు అనుగుణంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతోందని, మహాత్ముడి ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా పల్లెలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నామని మంత్రి అన్నారు. దేశానికి గాంధీజీ అందించిన సేవలు సదా స్మరనీయమని మహాత్మునికి మంత్రి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, సత్యాగ్రహమే ఆయుధంగా అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్య సముపార్జన చేసిన మహనీయులు మాహాత్మాగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గంలో పయనించి, దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల సాకారం

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, అక్టోబర్ 02(మనం న్యూస్):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గృహలక్ష్మి పథకం క్రింద మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరం భక్తరామదాసు కళాక్షేత్రంలో లబ్ధిదారులకు జి.ఓ.58, 59, క్రింద 91 మంది, గృహలక్ష్మి పథకం క్రింద 119 మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్వర్వులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద వారికి సొంతింటి కళను సాకారం చేసుందకు అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడంతో పాటు ఇంటి స్థలం కలిగిన పేదలకు గృహలక్ష్మి పథకం క్రింద ఇళ్లనిర్మించుకునే బృహత్తర కార్యక్రామానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీకారం చుట్టారని మంత్రి అన్నారు. కార్యక్రమం లో మేయర్ పునుకొల్లు నీరజ, డి.సి.సి.బి.చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పల్లా రోజ్లీన్, మందడపు లక్ష్మి, రుద్రగాని శ్రీదేవి,పాకాలపాటి విజయనిర్మల, మాకూబుల్, డోన్వన్ సరస్వతి,మేడారపు వెంకటేశ్వర్లు,దండా జ్యోతిరెడ్డి, మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మాలిశ్వరి,ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టవరెక్కిన సింగరేణి నిర్వాసితులు

### న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం: పొంగులేటి

### అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకూ అడ్డుకుంటాం..

### బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రా కామేష్

8లో..

# మీడియా కమీషన్ కోసం గళం విప్పిన జర్నలిస్టులు

**- భద్రత కల్పించాలని గాంధీ విగ్రహానికి మొరపెట్టుకున్న పాత్రికేయులు**

**- టియుడబ్ల్యుజె ఐజెయు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు**





**ఖమ్మం, అక్టోబర్ 02(మనం న్యూస్) :** ప్రజా స్వామ్యానికి నాలుగో స్థంభమైన మీడియ రంగాన్ని పరిరక్షించాలని ,మీడియాకు భద్రత కల్పించి ,మీడియ కమీషన్ ను వేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా టియుడబ్ల్యుజె (ఐజెయు) ఆధ్వర్యంలో గాంధి జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. జిల్లాలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలను చేపట్టి జాతీపిత మహత్మగాంధీ విగ్రహానికి మొరపెట్టుకున్నారు. పలు చోట్ల మహత్మగాంధి తోపాటు ఆర్డీవోలకు, తహసిల్దార్లకు మెమోరాండం సమర్పించారు. వైరా లో ఎంపి నామ నాగేశ్వర్ రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గాంధిచౌక్ లోని మహత్మగాంధి విగ్రహం వద్ద జర్నలిస్టులంతా నిరసన వ్యక్తం చేశారు.ప్లకార్డులను చేతబట్టి సెవ్ జర్నలిజం అంటూ నినాదాలు చేశారు. మీడియాతో పాటు మీడియా లో పనిచేసే వ్యక్తులకోసం భద్ధతా చట్టంను అమలు చేయాలని, విభిన్నమైన రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో మీడియా కమీషన్ వేయాలని,జర్నలిస్టుల రైల్వే పాస్ లను పున:రుద్దరించాలని,జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని,జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ మాట్లాడ్తూ దేశంలో బిజెపి పాలన వచ్చిన తరువాత మీడియకు రక్షణ లేకుండా పోయిందని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను నిర్వీర్యం చేశారని విమర్శించారు.ఎలక్ట్రానిక్ మీడియాకోసం కేంద్రం ప్రత్యేక చట్టం తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు.టియుడబ్ల్యు జె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడ్తూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక కమిటీ బీహార్ రాజధాని పాట్నాలో తీసుకున్న నిర్ణయం మేరకు జాతీపిత మహాత్మా గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీని 'డిమాండ్స్ డే'గా పాటించాలని దేశవ్యాప్త పిలుపు ఇచ్చారని అందులోభాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.జాతీపిత గాంధిజి కూడా ప్రముఖ పాత్రికేయుడు సంపాదకుడని నేటి పాలకులు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోక పోవడంతో ఆయనకే మొరపెట్టు కుంటున్నామన్నారు. బిజెపి 2లో..

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశా

## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** ఖమ్మం నగరం శ్రీనగర్ కాలని రోడ్ నెం.13 లోని సెంటురీ స్కూల్ వద్ద బివిఎస్ ప్రభాకర్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ..పార్టీలకు అతీతంగా నాకు మద్దతు ప్రకటించిన అందరికీ ధన్యవాదాలు. ఖమ్మం కు తీసుకొచ్చిన నిధులన్నిటిని ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి వినియోగించుకున్నాం. ప్రతి సంవత్సరం ఒక్కడికి కేటిఆర్ గారిని తీసుకొచ్చి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు, మరుసటి సంవత్సరం ప్రారంభోత్సవాలు చేస్తున్నాం.ఇలా గడచిన ఏడు ఏళ్ల వరుసగా ప్రతి సంవత్సరం కేటిఆర్ గారి చేతుల మీదగా పనులు ప్రారంభించినం. మొన్న కేటిఆర్ గారు రూ.1390 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ప్రజలు అభివృద్ధి పట్ల ఎంతో అవగాహనతో ఉన్నారు.2014 నాడు ఖమ్మం నగరంలో ఏం వసతులు సౌకర్యాలు ఉన్నాయి నేడు ఏం ఉన్నాయో మా వద్ద స్పష్టమైన ప్రగతి నివేదన ఉంది.2014 కి ముందు 2023 కి తేడాను ప్రజలు ఒక్కసారి గమనించాలి.నాడు త్రాగునీటి నల్లాలు 25,534 ఉండగా నేడు 75,318 ఉన్నాయి. నగరంలో త్రాగునీటి కోసం పైప్ లైన్ వ్యవస్థ 217కిలోమీటర్ లు ఉండగా నేడు 615 కిలోమీటర్ లు ఉన్నాయి. త్రాగునీటి ట్యాంక్ లు(ఓవర్ హెడ్ ట్యాంక్) కేవలం 7 ఉండగా నేడు 27 కి పెంచినం.ఖమ్మం నగరంలో చెత్త సేకరణ నిమిత్తం శానిటేషన్ వాహనాలు కేవలం 14 వాహనాలు ఉండగా నేడు 143 వాహనాలు ఉన్నాయి.. గతంలో పబ్లిక్ టాయిలెట్స్ 3 ఉండగా నేడు 41 చోట్ల అన్ని ప్రధాన కూడళ్లలో నిర్మించినం.స్మశాన వాటిక ఒకటి ఉండగా నేడు నాలుగు ఉన్నాయి.. అద్భుతంగా తీర్చి దిద్దినంఒకప్పుడు ఒకటి కూడా లేదు.. ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్స్ హైజెనిక్ కండిషన్ తో రెండు నిర్మించినం.ఖమ్మం ఖ్యాతిని పెంచడానికి ప్రజల సౌకర్యార్థం ప్రతి గల్లీలో సీసీ రోడ్స్, సీసీ డ్రెయిన్లు నిర్మించినం.దంసలాపురం వద్ద ప్రజలు గంటలతరబడి ఎదురు చూసే వారు. దాని కోసం రూ.70కోట్లు తీసుకొచ్చి వెంట బడి, పట్టు బట్టి నిర్మించినం తద్వారా నేడు ప్రజా రవాణా చాలా సులభతరంగా మారింది.ఇదే ఒరవడి కొనసాగాలంటే మళ్ళీ మనం బిఆర్ఎస్ ప్రభుత్వం ను గెలిపించుకోవాలి.ఇంకా చేయాల్సిన అభివృద్ధి ఉంది.. నా ఆలోచన నాకు ఉంది. ఇక్కడే పుట్టిన బిడ్డగా చెప్తున్నా.నేను ఖమ్మం భూమి పుత్రుడను. ఇక్కడే చదువుకున్నా.. ఇక్కడే కళాశాల, ఆసుపత్రి పెట్టిన. మా నాన్న ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసినా ఓడినా ఇక్కడే ఉన్నాం. పక్క చూపులు చూడలే. నేను ఇక్కడే ఉంట. వేరే వాళ్ళు వస్తారు ఇక్కడ పోటీ చేస్తారు. సాయంత్రం కాగానే వాళ్ళ ఊరికి వెళ్ళిపోతారు.. ఇక్కడ ఉండరు. ప్రజలు ఇది గమనించాలి. అందుకే ఇక్కడ నన్ను అక్కడ కేసీఅర్ ని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, గరికపాటి వెంకటేశ్వర్ రావు(జివిఆర్), వల్లభనేని రామారావు, ఋట. జానకిరామయ్య , ఏపూరి మురళీ, విద్యా సాగర్, శేషగిరి, పంది మల్లయ్య, ఏపూరి ఉషా, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# విశ్వ మార్గదర్శి గాంధీ

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం, అక్టోబర్ 2(మనం న్యూస్) :** అహింసే ఆయుధంగా స్వాతంత్ర సంగ్రామం నడిపించిన విశ్వ మార్గదర్శి మహాత్మా గాంధీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... స్వాతంత్ర పోరాటంలో గాంధీ శాస్త్రి ల సేవలు కొనియడారు. నేటికీ కాంగ్రెస్ వారు చూపిన బాటలోనే పార్టీ ముందుకు పోతుందని రాహుల్ గాంధీ కూడా ప్రేమ,స్వేచ్ఛ, సమానత్వం అహింసా కోసం పోరాడుతున్నారని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులాల, పేరుతో మతాల పేరుతో రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. కుల రహిత వర్గ రహిత ప్రజా స్వామ్య పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ రాహుల్ గాంధీ కి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా టిఎన్టియుసి అద్యక్షులు కొత్తా సీతారాములు , జిల్లా మైనారిటీ సెల్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,దర్జి చెన్నారావు,ముడుముంతల గంగరాజు యాదవ్, మద్దినేని రమేష్, గజ్జెల్లి వెంకన్న,బాణాల లక్ష్మణ్, సయ్యద్ గౌస్, నుకారపు వెంకటేశ్వర్లు,షేక్ జహీర్, కొత్తపల్లి పుష్ప, రమేష్, పర్వత శ్రీనివాస్, ముజాహిద్దీన్, సమీర్, గాదర్ బాబు, కృష్ణయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన 50 కుటుంబాలు..



**ఖమ్మం, అక్టోబర్ 2(మనం న్యూస్ :** ఖమ్మం కార్పొరేషన్ 28వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న అధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్, ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తురక వెంకన్న, శాగ బగ్గలయ్య, చెరుకుపల్లి రాంబాబు, జీ నాగేశ్వర రావు, పత్తికొండ వెంకటేశ్వర్లు, జి పుల్లారావు, పాముల కృష్ణమూర్తి, చౌడబోయిన రాందాసు, మదాసి జనార్ధన్, తాటికొండ మోహన్ రావు, పొడకంటి వేణు, పిల్లలమర్రి తిరుపతయ్య, బంగారు సత్యనారాయణ, సంకీసుల వెంకటేశ్వర్లు, వెంకట రమణ, చెరుకూరి సుధాకర్, కోటిబోయిన పర్వతాలు, కళ్లెం సత్తిరెడ్డి, ఆలేటి రాము, బ్రహ్మం, నల్లబెల్లి సోమ శేఖర్, శ్రీనివాస్, వెంకయ్య, రామారావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మయోర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న, విద్యుత్ డివిజన్ అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, కొప్పెరా నర్సింహా రావు, దడాల రఘు, సుంకర సతీష్, లింగయ్య, బాసిపొంగు వెంకటేశ్వర రావు, గంగరబోయిన రవి తదితరులు ఉన్నారు.

# గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎంఎల్ఏ మదన్ లాల్



**వైరా టౌన్, అక్టోబర్ 2(మనం న్యూస్) :** వైరా లో గాంధీ జయంతి సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడని కొని ఆడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నామ సమక్షంలో బీఆర్‌యస్‌లో పలువురు చేరిక



**వైరా రూరల్, అక్టోబర 2(మనం న్యూస్) :** వైరా మండలం గొల్లేనపాడు గ్రామని కి చెందిన 12 కుటుంబాలు బాణోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో ఎంపీ నామ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు కంచర్ల బాలకృష్ణ కంచర్ల రాంబాబు కంచర్ల వెంకటకృష్ణ, కంచర్ల డేవిడ్ ,కంచర్ల ప్రభాకరు, కంచర్ల శ్రీను, పెద్ద పోగు నాగ సైదులు, పెద్ద పోగు మస్తాన్ ,పెద్ద పోగు పుల్లయ్య ,పెద్ద పోగు చిన్న సైదులు, పెద్ద పోగు గోపి లకు బీఆర్ యస్ కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రైతు బంద్ జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, బీఆర్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీత రాములు మొరంపుడి ప్రసాద్, కిలారి శ్రీనివాసరావు, మడిపల్లి నాగేశ్వరావు, జుజ్జూరు వెంకటనారాయణ, శెనగ ప్రమోద్ కుమార్,నల్లమోతు లక్ష్మి నారాయణ,, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ 2(మనం న్యూస్):** మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా గాంధీచౌక్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పాలకవర్గం కార్యవర్గం అత్యధిక సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి శ్రీనివాస్ , మాశెట్టి వరప్రసాద్ , గుంటుపల్లి దివాకర్ గుప్తా , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం నుండి ఉపాధ్యక్షులు పులిపాటి ప్రసాద్ , ఆ సోసియేట్ కార్యవర్గ సభ్యులు రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం ఎడమ కంటి రామారావు , వివిధ విభాగాల వైస్ చైర్మన్లు బొలిశెట్టి నాగేశ్వరరావు , ఎర్రం రామకృష్ణ , ఊటూరి లక్ష్మీనరసింహారావు , విన్నమూరి వెంకట సుబ్బారావు , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి కొదుమూరు మధుసూదన్ రావు , పసుమర్తి లక్ష్మణరావు , మానేపల్లి నగేష్ , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ మరియు ఖమ్మం నగర ఆర్యవైశ్య కార్యవర్గం కొదమూరు మోహన్ రావు , ఇనుగుర్తి సతీష్ , వెంపటి జగదీష్ , వేమిశెట్టి మోహన్ రావు , డోకుపర్తి శ్రీనివాసరావు , దోసపాటి కిరణ్ , కొంకిమల్ల వేణు , దాచేపల్లి రామకృష్ణారావు , వేముల శ్రీనివాసరావు , తుమ్మలపల్లి రవీందర్ , సోమా రవీందర్ , కందిబండ వేణుగోపాలరావు , కొల్లా రామారావు , సుగ్గల కిరణ్ , రంగా అప్పారావు , కొదమూరి భద్రయ్య తదితర ఆర్యవైశ్య సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# గువ్వలగూడెంలో మంచినీటికై రోడ్డెక్కిన దళితులు

**నేలకొండపల్లి, అక్టోబర్ 2(మనం న్యూస్):** మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన దళితులు మిషన్ భగీరథ మంచినీటికై రోడ్డెక్కిన ఘటన సోమవారం ఉదయం జరిగింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో గత 15 రోజులుగా మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగుతుండడంతో దళితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాతో పాటు గ్రామానికి, సమీప గంగమ్మ తల్లి గుడికి మధ్యన ఉన్న బోరు ద్వారా గ్రామం మొత్తానికి మంచినీటి సరఫరా జరిగేది. గత ఏడాది నేషనల్ హైవే నిర్మాణం సందర్భంగా అడ్డుగా ఉన్న బోరును నేషనల్ హైవే వారు తొలగించడంతో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ మంచినీటిని గత ఏడాది నుండి కేవలం ఎస్సీ కాలనీకి మాత్రమే సరఫరా చేస్తున్నారు. మరొక బోరు నుండి మిగతా గ్రామస్తులకు నీటి సరఫరా చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా నేషనల్ హైవే వారు చేస్తున్న రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులకు లీకేజీ ఏర్పడి ఎస్సీ కాలనీకి మంచినీరు అందక దళితులు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో స్థానిక ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై ధర్నా, ఆందోళనకు దిగారు.



పెద్ద సంఖ్యలో మహిళలు ఖాళీ బిందెలను రోడ్డుపై అడ్డుగా పెట్టి మంచినీటికై గట్టిగా నినదించారు. సుమారు అర్ధగంటకు పైగా ధర్నా చేయడంతో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులతో చర్చించారు. నేషనల్ హైవే నిర్మాణం సందర్భంగా తొలగించిన బోరుకు బదులుగా వేరొక చోట తిరిగి బోర్ వేయాలని పట్టుబట్టారు. పోలీసులు నేషనల్ హైవే వారితో ఫోన్లో సంప్రదించి సమస్యను వివరించారు. ఎట్టకేలకు మంచినీటి బోరు వేసేందుకు నేషనల్ హైవే వారు అంగీకరించడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగూరు వెంకటేశ్వర్లు, పంచాయతీ గుమస్తా నాగరాజు, కొలిక పొంగు సుశీల తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ జయంతి రోజున శాంతియుత నిరాహార దీక్ష

## చంద్రబాబు అక్రమ అరెస్టు పై ఒకరోజు నిరసన దీక్ష

**ఖమ్మం, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం ఒక రోజు దీక్ష చేపట్టారు. తొలుత మహాత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి కార్యాలయంలోని ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మందపల్లి రజినీ, అధికార ప్రతినిధి చుండూరి రాజరాజేశ్వరి, వెలగపూడి విజయలక్ష్మి, కామ అనిత, పెంట్యాల వైదేహి,సూర్యదేవర నాగమణి, దీవెల రాములమ్మ, యం. ప్రమీల, జి.వసంత,యం.లక్ష్మి, కే.రాములమ్మ, యం.రజినీ, దొండపాటి త్రిపురాదేవి, దండ తులసమ్మ, పద్మనాభుల నారాయణ రావు, రాతికొండ అశోక్, రావెళ్ళ అనంతరామయ్య,కొలికొండ మురళి, కర్నాటి అశ్విని కుమార్, చిరుమామిళ్ల రవి, నల్లమల రంజిత్,ఆర్య ప్రసాద్, మందా వెంకటనారాయణ, రేమల్ల వెంకన్న, పాలడుగు కృష్ణప్రసాద్, పాల్వంచ రామారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, చేతుల



నాగేశ్వరరావు,తుల్లూరి మోహనరావు, పొదిల భూపతి, బి.వి.రాఘవులు,బడే సాహెబ్, బొడిపుడి రవి,నల్లమోతు కర్నాటి సీతారాములు , టి.వి.రాజు, ధూళిపాళ్ల నాగేశ్వరరావు, దొబ్బల మురళి,పొలవరపు బోస్ బాబు, సీతారాములు, కాటంనేని వీరభద్రరావు, దీవెల వీరనారాయణ, కన్నేటి పృథ్వి, కూచిపూడి జై, నాగండ్ల లక్ష్మణ్,కొల్లు పూర్ణ, బైరు అప్పారావు, వడ్డురి బాబు,తాళ్లూరి నారాయణరావు, జక్కంపూడి రామంజయ్య, నారపనేని శంకర్, చల్లగుండ్ల రమేష్, పూనాటి కోటి, చావా నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నాచారం ఆలయానికి రూ.1.60 లక్షలతో సిసి రోడ్డు

## శంఖుస్థాపన చేసిన ఎంఎల్ఏ మెచ్చా : పలు కుటుంబాల పరామర్శ

**దమ్మపేట, అక్టోబర్ 2(మనం న్యూస్) :** మండలం లోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరరావు పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అనడంలో ఎలాంటి సందేహం లేదు.. నిధులు తేవడంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకుసాటి ఎవరు రారు. ఆలయాలకు కోట్ల రూపాయలతో సిసిరోడ్లు మంజూరు చేయించిన ఏకైక నాయకుడు ఎమ్మెల్యే మాత్రమే. నాచారం ఆలయానికి 1కోటి 60లక్షలతో సిసి రోడ్డు మంజూరు చేయించి సోమవారం శంఖుస్థాపన చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు మేలు చేసే ఎమ్మెల్యే మళ్ళీ గెలిచి మంత్రి స్థాయిలో ఆలయానికి తిరిగిరావాలనీ ఆశీర్వదించారు. స్థానికులు మహిళలు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. అదే గ్రామంలో బెతిని నాగేశ్వరరావు సతీమణి మల్లె శ్రీనివాస్ రావు ఇటీవలే మరణించడంతో వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా





మల్లికార్జున్ రావు, ఎంపీటీసీ గూడపాటు వెంకట్ రావు, సర్పంచ్ వెంకమ్మ, ఉప సర్పంచ్ నరు కొల్ల భాస్కర్ రావు, దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్, గూడపాటి ప్రసాద్, బేతినీ సురేష్, గొల్ల రాంబాబు,చీకటి పుల్లయ్య, గూడపాటి నాగేశ్వరరావు,రాయల సూరి బాబు,చీకటి రామారావు, చీకటి అదినారాయణ, వెల్లి న రాఘవ రావు, తల్లూరు రాఘవ రావు, జల్లిపల్లి కోటేష్ , గోపాల్ రావు, సత్యనారాయణ, గోపాల కృష్ణ, రాయల నాగేశ్వరావు, సత్య, పండు, అశోక్, రమేష్, రెడ్డిమల్ల నాగయ్య తదితరులు ఉన్నారు.

# జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

**దమ్మపేట, అక్టోబర్ 2(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని సోమవారం పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గాంధీ చిత్రపటాని కి, మల్కారం రోడ్ లో గాంధీ విగ్రహానికి అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ పూలమలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కారం ఎంపీటీసీ నాయుడు శ్రీను, వార్డ్ సభ్యులు చిన్నశెట్టి యుగంధర్, యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, సీనియర్ నాయకులు కేక్కిరాల రమేష్, పర్వతనేని ప్రసాద్, కందుల వెంకటేశ్వరరావు, చక్రాల మల్లేశ్వరరావు, పసుమర్తి పెద్దబాబు, గట్ల సర్వేశ్వరరావు, పగడాల కృష్ణారావు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, సంగాసాని శ్రీధర్, పండేటి వెంకటేశ్వరరావు, పెనుబల్లి లక్ష్మి, మైనార్టీ నాయకులు సర్దార్, యాకూబ్ పాషా, దర్నసోత్ నరేష్, అన్నారపు నాగేంద్ర, వేముల శ్రీను, జెట్టి వెంకట్, సుబ్బారావు, చిన్నశెట్టి మధు, రామ బ్రహ్మం, అయ్యప్ప, అభిమానులు పాల్గొన్నారు..



# దొడ్డా వెంకటేశ్వరరావు ను పరామర్శించిన రావు జోగేశ్వరరావు

**దమ్మపేట, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** దమ్మపేట బిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి దొడ్డా రమేష్ నాన్న దొడ్డా వెంకటేశ్వరరావు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సత్తుపల్లిలో పెద్ద కుమారుడు సురేష్ ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసి సోమవారం రోజు వెంకటేశ్వరరావు ను భద్రాద్రి జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు,దమ్మపేట సొసైటీ చైర్మన్, పామాయిల్ రాష్ట్ర ఎడ్వయిజరీ కమిటీ సభ్యులు రావు జోగేశ్వరరావు పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు కుకలకుంట రవి, ప్రసాద్, నరేంద్ర వున్నారు.



# గాంధీ విగ్రహానికి అంగన్ వాడి, ఆశా వర్కర్ల వినతి

**దమ్మపేట, అక్టోబర్ 2(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో సోమవారం ఉదయం గాంధీ జయంతి సందర్భంగా అంగనవాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు గాంధీ మహాత్ముడికి తమ డిమాండ్ల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి, ఆశ వర్కర్లు మాట్లాడుతూ న్యాయమైన తమ డిమాండ్ల పరిష్కరించాల న్నారు. సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము, జిల్లా నాయకులు తంగళ్ళమూడి శివకృష్ణ , అంగన్ వాడి ,ఆశా , నాయకురాలు పద్మ ,వెంకటలక్ష్మి ,బేగం ,శాంతి శేషకుమారి .తదితర అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

**పాల్వంచ, అక్టోబర్ 2 (మనం న్యూస్):** వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు సోమ వారం జరిగాయి. వాసవి క్లబ్ జిల్లా నాయకులు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ గాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడ వాలన్నారు. వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ అంతర్జాతీయ అనుసంధానకర్త తాటికొండ సురేష్ వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ సభ్యత్వం తీసుకున్నందుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ పెండ్యాల రోజాలక్ష్మి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జూలూరి మల్లేష్ వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జూలూరి మణి, జోన్ చైర్మన్ వంకదార ఇందిరా, రేపాక పద్మజ, విశ్వాంబరి, పసుమర్తి నిర్మల, కొత్తగుండ్ల తేజ, అరేంజ్ మెడికల్ శ్రీనివాస్, పెండ్యాల సతీష్, రాయపూడి ప్రదీప్, ధారా నరసింహారావు, బ్యాంకు చారి, టి శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ, సిసి రోడ్లు

## రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**మణుగూరు; అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి సుమారు 87 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పాటుపడుతున్నదన్నారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుంటే విపక్షాలు పగటి వేషగాళ్లలాగా గ్రామాల్లోకి వచ్చి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.



# కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మణుగూరు, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. టీపీసీసీ మెంబర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్, పినపాక నియోజక వర్గం కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘణ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి శివ సైదులు, ఐఎన్టీయుసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్, బీసీసెల్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ లతీఫ్, ఐఎన్టీయుసీ సెక్రెటరీ నారాయణ,యువజన నాయకులు వజ్జ మహేష్, కొమ్ము నాగేంద్ర, కలబోయిన నాగరాజు,చింటు, బోలే,మురళీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మీసేవ, ధరణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి : కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనం ప్రతినిధి) :** మీసేవ, ధరణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని తహసిల్దార్ లో రిజిస్ట్రర్లు తో నిర్వహించిన టెలికాన్ఫిడెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తాసిల్దారులు తమ మండలాల్లో జీవో నెంబర్ 58, 59, 76, దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అసంపూర్తిగా ఉన్న పనులను ఈ నెల 4 వరకు పూర్తిచేసి నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఏవో గన్యా, కలెక్టరేట్ సూపరిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# బట్టా విజయ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల మాజీ జెడ్.పి.టి.సి.పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బట్టా విజయ గాంధీ కి పలువురు కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనునిత్యం పినపాక నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పథకాలను విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న గాంధీని అభినందించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండలంసీనియర్ కాంగ్రెస్ నాయకులు, పూలపెల్లి సుధాకర్ రెడ్డి పలువురు నాయకులు ఉన్నారు.



# మహాత్మాగాంధీకి నివాళులర్పించిన ఎడవల్లి కృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ పరిధి సూపర్ బజార్ సెంటర్లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలవమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో ఎడవల్లి మాట్లాడుతూ గాంధీ చూపిన బాటలో అందరూ నడవా లన్నారు.

**అన్నీ దానాల కంటే ఆన్న దానం మిన్న ...**

పట్టణ పరిధిలోని మేదర బస్తిలో కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో విక్కి బాయ్స్ సమక్షంలో ఏర్పాటు చేసిన వినయక అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ఆన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బి బ్లాక్ డెలిగేట్ రాయల శాంతయ్యా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,ఉమ్మడి రాష్టల ఐఎన్ టియుసి సెక్రెటరీ జెలిల్,పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి,కొత్తగూడెం పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ అక్బర్,పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దిన్,చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ పక్రొద్దిన్, పట్టణ మైనార్టీ మహిళ అధ్యక్షురాలు జరీనా, పట్టణ మహిళ అధ్యక్షురాలు వాలి, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరావు, కొలిపాక సత్యనారాయణ,సాంబయ్య,గడ్డి గుట్ట నరేష్, గుంటీ రాంచందర్, మొద్దు శీను కమిటీ సభ్యులు ధాన్ రాజ్, హైమద్, రాము, రెడ్డి, హరీష్, కళ్యాణ్,రిషి, సాయి, వినోద్, నవీన్, సుమన్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# అహింసా సిద్ధాంతాన్ని చాటి చెప్పిన మహనీయుడు గాంధీ

## – కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటి చెప్పిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో గాంధీ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ మహాత్ముడు ఏది చెప్పారో అది ఆచరించారని తెలిపారు. అహింసా సిద్ధాంతాన్ని నమ్మి ప్రపంచ దేశాల మద్దతు పొందారని తెలిపారు. ఆయన ఆశయాలు నేడు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. వాటిని కింద స్థాయి ప్రజలకు అందేవిధంగా పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లాలోని ఇతర అధికార యంత్రాంగానికి రోల్ మోడల్గా ఉండే విధంగా కలెక్టరేట్ ఉద్యోగులు మహాత్ముని జీవితంలో చూపిన విధంగా చిత్త శుద్ధితో, మనుసు పెట్టి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, పిడి డిఆర్డిఏ మధుసూదన్ రాజు, జిల్లా రెవెన్యూ అధికారి రవీంద్రనాథ్, ఏఓ గన్యా, జిల్లా అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

## గాంధీ జయంతి రోజు నుంచి ఎన్నికల ప్రచారానికి నాంది

## ఎమ్మెల్సీ తాత మధు,తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, అక్టోబర్ 2 (మనం న్యూస్):** గాంధీ జయంతి రోజున ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ తాత మధు పేర్కొన్నారు. సోమవారం నాడు కేకే ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం కెసిఆర్ పరిపాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్రం సిద్ధించిన రాష్ట్ర అభివృద్ధి చెందలేదని, తెలంగాణ రాష్ట్రలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం ఆయన చేసిన నాటి నుండి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతుందని ఆయన అన్నారు. వ్యవసాయ పరంగానికి రైతులకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని, గిరిజనులకు పోడుగు హక్కుపత్రాలతో పాటు రైతుబంధు కూడా ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా మంజూరు కాలేదన్నారు. కెసిఆర్ రాష్ట్రంలో మెడికల్ కాలేజీ కేటాయించి విద్యార్థులకు చదువును అందించారని ఎమ్మెల్సీ తాత మధు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రంలో కూడా పేదలకు పింఛన్ 2,000 వేల రూపాయలు కూడా ఇవ్వటం లేదన్నారు. తెలంగాణ లో కేసీఆర్ ప్రభుత్వం నాలుగు వేల రూపాయలు అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా పది సంవత్సరాల్లోనే అభివృద్ధి చేసి చూపించారని, నేడు రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రావ్ను గెలిపిస్తే భద్రాద్రి నియోజకవర్గని అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.

**ఒక్కసారి అవకాశం కల్పించండి... అభివృద్ధి చేసి చూపిస్తా: తెల్లం వెంకట్రావు**



ఈసారి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రెండవసారి పోటి చేస్తున్నానని, మొదటిసారి స్వల్ప మెజార్టీతో ఓడిపోయానని, ఈసారి తను గెలిపిస్తే నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెల్లం వెంకట్రావు అన్నారు. స్థానికుడిని, నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉంది. గిరిజనులు ,దళితులు, ప్రజలకు కావలసిన మౌలిక వసతులు అన్ని తనకు తెలుసునని వాటిని నెరవేర్చేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే ఒక్క భద్రాచలం నియోజకవర్గం మాత్రమే వెనకబడిందని, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తనకు ఓటు చేసి గెలిపించాలని అప్పుడే అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అరికెళ్ల తిరుపతిరావు కొలిశెట్టి కృష్ణమూర్తి దుమ్ముగూడెం అధ్యక్షులు అన్నెం సత్యాలు, తెల్లం సీతమ్మ చర్ల మండలం నాయకులు రాజారావు, లంకల రాజు, వెంకటాపురం నాయకులు రాంబాబు, మురళి వాజేడు నాయకులు కృష్ణారెడ్డి స్థానిక నాయకులు నక్క ప్రసాద్ ,రమాకాంత్, రజనీకాంత్, నవాబ్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# గులాబీ జెండా వెంట యావత్ ప్రజానీకం

## 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక : రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు, అక్టోబర్ 2 (మనం న్యూస్):** మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో మాజీ బిజెపి మండల అధ్యక్షులు గద్దం సతీష్ ఆధ్వర్యంలో ఆయనతో పాటు బుర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ ,బిజెపి పార్టీల నుంచి సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆహ్వానించారు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాలు పట్టణాలు అభివృద్ధి పదంలో దూసుకెళుతున్నాయన్నారు. గులాబీ జెండా విజయం నల్లేరు పై నడకేనని బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ ఖాయమని మూడోసారి సీఎం కేసీఆర్ కె పట్టం కట్టేందుకు యావత్ ప్రజానీకం సిద్ధంగా ఉందన్నారు.

# టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీలు చేపట్టాలి

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్



**మణుగూరు, అక్టోబర్ 2 (మనం న్యూస్)** : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో టీచర్లకు ప్రమోషన్లు, బదిలీలు, పండిట్ పీఈటీలకు ప్రమోషన్స్ ఇచ్చి వెంటనే బదిలీలు చేపట్టాలని మణుగూరులో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ మీరా హుస్సేన్ కారం సీతారామయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు కూడా ప్రమోషన్స్ , బదిలీలు వెంటనే నిర్వహించాలన్నారు. పండిట్ పీఈటీ పోస్టులను అప్ గ్రేడేషన్ చేసి వారికి కూడా ప్రమోషన్స్ ఇచ్చి ఈ బదిలీలలోనే బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందుగానే ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని షెడ్యూల్ ను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ మీరా హుస్సేన్, కారం సీతారామయ్య, ట్రెజరర్ మేరెడ్డి ఇంద్రసేనారెడ్డి , కార్యదర్శులు నిట్ట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ శేష జీవితాన్ని ఆహ్లాదంగ గడపాలి

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** సిటిజన్స్ వారి శేష జీవితాన్ని ఆహ్లాదకరంగా గడపాలని అందుకు ఒంటరితనాన్ని జయించాలని తద్వారా మానసికంగా దృఢంగా ఉంటారని న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. సోమవారం చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న ముత్తబాయి మెమోరియల్ శ్రీ జ్యోతి అనాధ వృద్ధాశ్రమంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మెడికల్ క్యాంపు మరియు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధాప్యం శాపం కాదని వృద్ధులు తమ జ్ఞానం మరియు అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు మరియు ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం శ్యాం శ్రీ ఆర్గనైజేషన్ కు నిత్యవసర సామాగ్రిని బహుకరించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్. రామారావు బ్రెడ్, అరటిపండు, కొంత నిత్యవసర సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జనరల్ సెక్రెటరీ రావిలాల రామారావు, సాహు సంతోష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు , ప్రభుత్వ హస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ స్వాతి, న్యాయవాది మెండు రాజమల్లు, పాల రాజశేఖర్, పారా లీగల్ వాలీంటర్ బి. రాజమణి, ఫార్మసిస్ట్ డేవిడ్, స్టాఫ్ నర్స్ పద్మ పాల్గొన్నారు.

# భద్రాచలం మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో గాంధీ జయంతి



**భద్రాచలం, సెప్టెంబర్ 2( మనం న్యూస్ ):** భద్రాచలం పట్టణంలో గల టియం ఆర్ ఎస్ భద్రాచలం బాలుర -1 పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ నేతృత్వంలో మన జాతిపిత, మహాత్మా గాంధీజీ 154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గాంధీజీ పాటించిన సిద్ధాంతాలు,వారు బోధించిన తత్వాలు ప్రతిబింబే విధంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నియమ నిబద్ధతలతో ప్రదర్శించారు. అలాగే అధ్యాపక, ఉపాధ్యాయక బృందం గాంధీ భారత స్వాతంత్ర ఉద్యమంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

# హక్కులు పరిరక్షణ కోసం జర్నలిస్ట్ ల నిరసన



**భద్రాచలం, అక్టోబర్ 2( మనం న్యూస్):** జర్నలిస్ట్ ల హక్కుల పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజె (ఐజెయూ) భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్ట్ లపై దాడులు నివారించాలని, జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్లకార్డులు పట్టుకుని స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ప్రదర్శనగా వెళ్లి పాత మార్కెట్ నందు గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ డి ఓ మంగీలాల్ కి అందచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా కోరారు.

# మహాత్మునికి ఘనంగా నివాళులర్పించిన కె.వి.రంగా కిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** పట్టణ పరిధి సూపర్ బజార్ సెంటర్ వద్ద మహాత్మగాంధీ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి రంగా కిరణ్ పూలమాలవేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కూలి లైన్ వద్ద రైతు బజార్ వద్దగల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం....**

జాతీయ గిరిజన యూనివర్సిటీని, పసుపు బోర్డును జాతీయ రహదారులకు గాను 13,525 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకు గాను కొత్తగూడెం సూపర్ బజార్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రంగా కిరణ్ పాలాభిషేకం నిర్వహించి ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు, సుజాతనగర్ మండల అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కటికల రంజిత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరాం, భీముడు, విజయ్, బోడియా, కుమార్, రాహుల్, పాల్గొన్నారు.



# మహాత్ముడి జీవితం ప్రపంచానికే ఆదర్శం

## – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** అహింసా మార్గాన్ని ఎంచుకొని ఎంతటి విజయాలనైనా సాధించ వచ్చని నిరూపించిన జాతిపిత మహాత్మగాంధీ ప్రపంచానికే ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ, రాష్ట్ర సమితీల పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో శేషగిరిభవన్లో సోమవారం గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కె.రత్నకుమారి, పట్టణ నాయకులు గోనె సురేష్, లక్ష్మీనారాయణ, భాగ్యలక్ష్మి, షాహీన్, షమీమ్, విజయలక్ష్మి, నాగయ్య, సోమయ్య, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య



**భద్రాచలం, అక్టోబర్ 2( మనం న్యూస్):** భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య 154 వమహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పాత మార్కెట్ సెంటర్ నందుగల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ చూపిన బాటలో అందరూ నడవాలన్నారు. నివాళి అర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,అడబాల వెంకటేశ్వరరావు,బంధం శ్రీనివాస్ గౌడ్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్ ఎన్ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డిస్టిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,మహిళా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పంధాల సరిత,తుమ్మల రాణి,కుమారి,వసీమా,పుట్టా జానకిరాణి, కుమారి,రూప దేవి,కట్ట కళ్యాణి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బారసాల వేడుకకు ఎంపీపీ రేగా కాళిక హాజరు



**కరకగూడెం, అక్టోబర్ 2 (మనం న్యూస్):** కరకగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కుమారుడు అయినా సయ్యద్ ఆరీఫ్ హుస్సేన్-రఫీయా దంపతుల పుత్రికలు ఆర్ఫియా బేగం,అసిఫా బేగం బారసాల వేడుకకు కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక హాజరై,చిన్నారులను ఎత్తుకొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రజా ప్రతినిధులు, పత్రికా మిత్రులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## భీమపాక పెదరాజుకు మహాకవి గుర్రం జాషువా పురస్కారం



**భద్రాచలం, అక్టోబర్ 2( మనం న్యూస్ ):** భద్రాచలం పట్టణంలోని గత పది సంవత్సరాల నుండి నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులను, దివ్యాంగులను, చేరదీసి వారికి ఆసరాగా నిలిచింది అందులో భాగంగానే ఈ మా సంస్థకు తెలంగాణ ప్రభుత్వం చే ఉత్తమ సేవా సంస్థగా, గౌరవాన్ని దక్కించుకున్న విషయం పట్టణ ప్రజలకు తెలిసిందే. అంతేకాకుండా తెలంగాణ రత్న అవార్డు, రోటరీ క్లబ్ భద్రాచలం వారిచే ఒకేషనల్ అవార్డు, బెక్కంటి శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ వారిచే ఆట అవార్డు, నేడు మహాకవి గుర్రం జాషువా జాతీయ పురస్కారం నిన్న రాత్రి విజయవాడ వారిచే సేవ రత్న అవార్డుకు ఎంపికైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం. అందులో భాగంగానే విజయవాడలో సంస్థ అధ్యక్షులు భీమపాక పెదరాజుకు మెమొంటోను అందించి ,శాలువా కప్పి గౌరవించడం జరిగింది, ఈ సందర్భంగా మహాకవి గుర్రం జాషువా పురస్కారంతో సత్కరించినందుకు పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ విజయవాడ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని భీమపాక పెదరాజు తెలిపారు.

## ఘనం గా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 02(మనం న్యూస్):** అన్నపురెడ్డిపల్లి గ్రామ ఉన్న జాతిపిత, మహాత్మా గాంధీ విగ్రహానికి లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పులవమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ మాట్లాడుతూ గాంధీ సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమం లోఅన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచబోడా పద్మ ఉప సర్పంచ్ పర్స వెంకట్,జిల్లా కిసాన్ సేల్ ఉపాధ్యక్షులు.చల్లపుల్లయ్య ,ఇనపనూరిజమలయ్య, పర్సమాధవరావు ,దోసపాటిరాంబాబ ు, పర్స ఁపుల్లారావు, వనమాశ్రీనివాసరావు, దారప్రదీప్,కంచర్ల శేషు,కోశెట్టి ముత్తేస్వరావు,కొత్తగుండ్ల సీతయ్య,దార ప్రవీణ్, తాత నాగేశ్వరావు,దార శ్రీను, చిట్లూరిశ్రీను ,గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# ఏ పార్టీ అధికారంలో ఉన్నా పోరాడి నిధులు సాధించిన చరిత్ర సిపిఎందే

### రోజుకో పార్టీ మార్చే అవకాశ వాదులు తాత మధు, తెల్లం వెంకట్రావ్ సిపిఎం విమర్శించే అర్హత వారికి లేదు : మచ్చా



**భద్రాచలం, అక్టోబర్ 2 (మనం న్యూస్ ):** భద్రాచలం నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి అంతా సిపిఎం ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు జరిగిందే, నాటి అధికారపక్షాలైన తెలుగుదేశం, కాంగ్రెస్ భద్రాచలం పట్ల వివక్షత చూపలేదు. తొమ్మిదిన్నర ఏళ్లలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా వివక్షత చూపింది బిఆర్ఎస్ అని సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. భద్రాచలం ఎంపీ, ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్, అధికార పక్షమేగా ఎందుకు నిధులు రాబట్టలేదని ప్రశ్నించారు. భద్రాచలం నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి అంతా సిపిఎం ఎమ్మెల్యేలు మురళి ఎర్రయ్య రెడ్డి, కుంజా బొజ్జీ, సున్నం రాజయ్య ఉన్నప్పుడు జరిగిందేనని, ఏ పార్టీ అధికారంలో ఉన్న పోరాడి నిధులు సాధించిన చరిత్ర సిపిఎం దేనని అన్నారు. రోజుకో పార్టీ మార్చే అవకాశవాదులు తాత మధు,తెల్ల వెంకటరావు లకు సిపిఎం ను విమర్శించే అర్హత లేదని అన్రాడు. యం.బి.నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో విద్య,వైద్యం, సాగునీరు, త్రాగునీరు,రోడ్లు, విద్యుత్తు మొదలగు రంగాలలో సమగ్రమైన అధ్యయనం చేసి ప్రభుత్వాల ముందు ప్రతిపాదన నుంచి వాటి సాధన కోసం చట్టసభలో పోరాటం తో పాటు ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీ అన్నారు. నేడు భద్రాచలం కు రక్షణ కవచంగా ఉన్న గోదావరి కరకట్ట నిర్మాణం నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో భద్రాచలం ఎమ్మెల్యేగా కుంజా బుజ్జి ఉండగా నిర్మించిందే అని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు సైతం రోడ్లు, కరెంటు సౌకర్యం అందించిన ఘనత సిపిఎం దేనని అన్నారు. మండల కేంద్రాలతో పాటు అవసరం ఉన్న ప్రతి చోటా పిహెచ్సి సెంటర్లు నిర్మాణం ద్వారా గిరిజన, గిరిజనేతర పేద ప్రజలకు వైద్యం అందుబాటులో తెచ్చింది సిపిఎం ప్రజాప్రతినిధులేనని గుర్తు చేశారు.. నేడు భద్రాచలంలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందింది సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడేనని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు చదువుకు దగ్గరయ్యే విధంగా సంక్షేమ హాస్టల్ లు, ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసే విధంగా సిపిఎం పార్టీ కృషి చేసిందని తెలిపారు. నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధి కోసం మారుమూల గ్రామాలకుసైతం చెక్ డ్యాములు, చెరువులు,లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సాధించడంతోపాటు సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం పోరాడింది సిపిఎం పార్టీయే నని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం భద్రాచలం కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేయాలని పోరాడి సాధించింది సిపిఎం, నాటి శాసనసభ్యులేనని అన్నారు. భద్రాచలం పట్టణంలో గోదావరి మంచినీరు అందించడం కోసం అన్ని పార్టీల సహకారంతో మంచినీటి సాధన పోరాట కమిటీ పేరుతో నిర్వహించిన ఉద్యమ ఫలితంగా మొదటి, రెండవ ,మూడవ వాటర్ ట్యాంకుల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం భద్రాచలం పట్టణాన్ని మినహాయిస్తే భద్రాచలం పట్టణాన్ని సైతం మిషన్ భగీరథ లో చేర్చాలని నాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య శాసనసభలో పోరాడారని దాని ఫలితంగానే నేడు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందుతుందని అన్నారు. గత తొమ్మిదిన్నర ఏళ్లలో భద్రాచలం పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణి వివక్షతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నారని అందుకే అభివృద్ధి జరగలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎంపీ, ఎంఎల్సి ,జడ్పీ చైర్మన్ ,జిల్లా మంత్రి వీరందరూ అధికారపక్షం అయినప్పుడు నిధులు ఎందుకు రాబట్ట లేకపోయారని ప్రశ్నించారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నేడు నియోజకవర్గంలోనీ ప్రజలు సిపిఎం వైపు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, వై వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ చంద్రస్వామివారి దర్శనం చేసుకొన్న తాతా మధు



**భద్రాచలం, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తాతా మధుసూదన్, ఎమ్మెల్యే అభ్యర్థి డా:. తెల్లం వెంకట్రావు సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగాగాంధీ జయంతి సందర్భంగ గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. తదనంతరం కేక్ ఫింక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# ఖభరస్థాన్ కట్టించేందుకు కృషి చేస్తా

### మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి, అక్టోబర్ 2(మనం న్యూస్):** రాష్ట్రంలో, దేశంలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమని పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయనున్నట్లు మాజీ ఎంపీ, కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలో చెరువుమాదారం గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు తమ సమస్యను పరిష్కరించాలంటూ ఖమ్మంలో అన్వర్ ఫౌండేషన్ చైర్మన్ జిలాని దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని ఖబరస్తన్ స్థలములో పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలువ ఉండడంతో చనిపోయిన ముస్లింల అంత్యక్రియలు చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అన్వర ఫౌండేషన్ చైర్మన్ జిలానీ చెరువుమాధారం ముస్లిం సోదరులతో కలసి మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ముస్లిం సోదరుల సమస్యను వివరించారు. గ్రామంలో 800 మంది ముస్లిం సోదరులు నివాసముంటున్నారన్నారు. ఖబ్రస్తాన్ లో ఏర్పడిన గుంతను పూడ్చడానికి 500 ట్రక్కుల మట్టి అవసరమవుతుందని తెలిపారు. గ్రామంలో ముస్లిం సోదరుల సౌకర్యార్థం ఒక షాదిఖానా నిర్మాణం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెండు రోజులలో ఖబరస్తాన్ లో మట్టి ఫిల్లింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. షాది ఖానా నిర్మాణానికి కూడా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. దీంతో ముస్లిం సోదరులు పొంగులేటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టవరెక్కిన సింగరేణి నిర్వాసితులు

## న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం: పొంగులేటి
## అసలైన లబ్దిదారులకు న్యాయం జరిగే వరకూ అడ్డుకుంటాం.. బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** సింగరేణి విస్తరణ కారణంగా నిర్వాసితులుగా ఉన్న అసలైన లబ్దిదారులకు ఇండ్ల స్థలాలు పంపిణీలో అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, మాయా బజార్ ప్రాంతంలోని కొందరు ప్రజలు సమీపంలోని సెల్ టవర్ ఎక్కి తమ నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు టవర్ దిగబోమని, భీష్మించుకుని కూర్చున్నారు. అర్హులైన తమకు ఇండ్ల స్థలాలు కేటాయించలేదని వారు నినాదాలు చేశారు.





**నిరసనకారులతో పొంగులేటి.....**
కొత్తగూడెం పర్యటనలో ఉన్న మాజీ ఎంపీ, కాంగ్రెస్ ఎన్నికల కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులతో మాటాడారు., తొందరపడవద్దని, ఇండ్ల స్థలాల పంపిణీ విషయంలో అన్యాయం జరిగితే ఖచ్చితంగా నిలదీద్దామని, కాంగ్రెస్ పార్టీ తమకు అండగా ఉంటుందని వారికి నచ్చచెప్పారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూం కట్టించి న్యాయం చేస్తామని పొంగులేటి హామీనిచ్చారు.
సింగరేణి విస్తరణ వలన చుంచుపల్లి మండలంలోని సింగరేణి ప్రాంతాలైన వనమా కాలనీ, ఎస్ ఆర్ టి నగర్, మాయా బజార్, ప్రాంతాలలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయాలని సింగరేణి సంస్థ కోరడం జరిగింది. వారికి ప్రత్యామ్నాయంగా కొత్తగూడెంలోని హెడ్డాఫీస్ ప్రాంతంలో నిర్వాసితులకు మంగళవారం ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తానని కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అర్హులైన తమకు అన్యాయం జరిగిందని కొందరు ప్రజలు టవర్ ఎక్కి తమ నిరసనను వ్యక్తం చేశారు.



**ఎంఎల్ఏ తొత్తులుగా ఉన్నవారికే స్థలాలు...: బిఎస్పీ**
సింగరేణి ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న ఎస్ ఆర్ టి, మాయాబజార్, వనమా నగర్ బాధితులకు ఇవ్వాల్సిన ఇంటి పట్టాల పంపిణీలో అధికార పార్టీ నాయకులు,అధికార పార్టీ అనుబంధ యూనియన్ నాయకులు, ఎంఎల్ఏకు తొత్తులుగా వ్యవహరిస్తున్న వారు అక్రమాలకు పాల్పడ్డారని, పట్టాల పంపిణీ ప్రక్రియను రద్దు చేసి మరల విచారణ జరిపించి అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్ డిమాండ్ చేశారు. నేడు జరగనున్న ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను రద్దు చేసి అసలైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చేయకపోతే పంపిణీ కార్యక్రమాన్ని బిఎస్పీ తరపున అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు.

# గాంధీజీ చిత్ర పటానికి ఎస్పీ నివాళి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** జాతిపిత మహాత్మా గాంధీజీ 154వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పి డాక్టర్ వినీత్ జి సోమవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం సాధించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింసా మార్గం భారతీయులకే కాదు మొత్తం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, త్రుప్పు పట్టిన సిద్ధాంతాలను పాటిస్తూ హింసా మార్గాన్ని ఎంచుకుని అమాయక ఆదివాసీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ,అభివృద్ధి నిరోధకులుగా మారవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్, డిసిఆర్బి సిఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, రాజువర్మ, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నాగేశ్వరరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆటోలోనే ప్రసవించిన మహిళ

**ఆళ్లపల్లి, అక్టోబర్ 2 (మనం న్యూస్):** బాలింత ఆటోలో ప్రసవించిన సంఘటన మండల పరిధిలోని పెద వెంకటాపురం గ్రామంలో చోటుచేసుకుంది. మహిళ భర్త సంపత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన గొగ్గల సౌజన్య సోమవారం పురిటి నొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. నొప్పులు ఎక్కువ కావడంతో గ్రామంలోని ప్రైవేట్ వాహనంలో(ఆటో) తరలించే క్రమంలో మార్గం మధ్యలో మగ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. అనంతరం అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది తల్లి బిడ్డలను మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తల్లి బిడ్డలను పరీక్షించిన వైద్యులు ఏటువంటి సమస్య లేదని తెలిపారు.



# జాతిపిత మహాత్మా గాంధీకి జెడ్పీ ఛైర్మన్ ఘన నివాళులు

**ఇల్లందు, అక్టోబర్ 02 (మనం న్యూస్):** టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ఇల్లందు మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గోలియా తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడ నిరోషా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ మంగీలాల్ నాయక్ బుర్ర ధర్మయ్య గౌడ్ మూడు సంజయ్ నాయక్. శేఖర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**
ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమ్ బజార్ లో ఉన్నటువంటి గ్రంథాలయం ముందు ఆయన విగ్రహానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి



జాఫర్, కార్యదర్శి వాసుదేవ్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు వంగుడోత్ నాగరాజ్, పట్టణ మైనారిటీ నాయకులు మసూద్, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవి భద్రం, ఈశ్వర్ గౌడ్, వెంకట్ నారాయణ, ఐ ఎన్ టి సి సెంట్రల్ కమిటీ నాయకులు ఎండి మహబూబ్, కే లక్ష్మణరావు, ఇమామ్, గొడుగు వేణు, పుల్లారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈసం లక్ష్మణ్, కమల్, మహిళా నాయకులు గాలి పల్లి స్వరూప, చెంచమ్మ, వీరు నాయక్, వర్మ, ఎగ్గుల శ్రీనివాస్, సర్దార్ భాయ్ ఇంకా ఇతరులు పాల్గొన్నారు.....

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

## పూలమాలవేసిన డాక్టర్ చందా సంతోష్ కుమార్

**కరకగూడెం, అక్టోబర్ 2(మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని గాంధీ స్మారక మేనేజర్ నాగ బండి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ మెంబర్ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్ పాల్గొనీ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పినపాక నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు బషీరుద్దీన్, పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి నితిన్, కరకగూడెం మండల మైనార్టీ సెల్ నాయకులు షేక్ రఫీ, చందా నాగేశ్వరరావు, కొత్తపల్లి సత్యనారాయణ, ఎస్కే మదర్ సాహెబ్, లతీఫ్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బైరిశెట్టి దుర్గా నరేష్ గారు, తదితరులు పాల్గొన్నారు



# గాంధీ విగ్రహానికి అంగన్వాడీ ల వినతి

**అశ్వాపురం, అక్టోబర్ 2 (మనం న్యూస్):** అంగన్వాడీ సిబ్బంది ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గత 22 రోజులు గా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మొండికుంట లో గాంధీ విగ్రహానికి సమస్య లతో కూడిన వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం బేషజలకు పోకుండా సమ్మె విరమణ కు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెర్పుల మల్లికార్జున్ అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోరేం శ్రీలత జిల్లా కార్యదర్శి రెడ్డి అరుణ అసోసియేషన్ నాయకులు హంసవేణి సుశీల పుల్లమ్మ రజిత రమణ నాగమణి కరుణ దీప్తి సక్కుబాయ్ రఫీకా తదితరులు పాల్గొన్నారు.



# గాంధీకి దమ్మాలపాటి నివాళి

**ఇల్లందు, అక్టోబర్ 2(మనం న్యూస్):** మహాత్మా గాంధీ మ జయంతి సందర్భంగా ఇల్లందు మున్సిపల్ . కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీ చిత్రపటానికి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కమిషనర్ నవీన్ కుమార్, మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, సయ్యద్ ఆజాం , తోట లలిత శారద , మొగలి లక్ష్మీ , అంకెపాక నవీన్ కుమార్ , కుమ్మరి రవీందర్ , వాంకుడోత్ తార, కో ఆప్షన్ సభ్యులు నాగమణి , మాజీ కౌన్సిలర్ ఎలమందల వాసు ఇల్లందు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 5 కోట్లతో అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ శంఖుస్థాపన

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 2 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గరల్స్ పాఠశాల/కళాశాల వద్దకు గతంలో ఒక కార్యక్రమానికి వెళ్ళిన సందర్భంలో విద్యార్థులతో మమేకమై వారి వద్ద నుంచి ఉపాధ్యాయుల ద్వారా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలు పరిష్కరిస్తానని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం కేసీఆర్ తో మాట్లాడి ఐటీడీఏ శాఖ ద్వారా 5 కోట్లు నిధులు మంజూరు చేయించారు. మంజూరైన 5 కోట్లతో నిర్మించనున్న స్కూల్ బ్లాక్, వాటర్ ట్యాంక్, కాపౌండ్ వాల్, డ్రైనేజ్ పనులకు శంఖుస్థాపన చేశారు. పాఠశాల మొత్తం తిరిగి పరిశీలించారు. పక్కనే ఉన్న డబుల్ బెడ్ రూంలకు మార్గం సరిగ్గా లేకపోవడంతో అధికారులపై మండిపడ్డారు. ఇల్లు ఇవ్వటమే కాదు మార్గాన్ని కూడా మంచిగా చేసి ఇవ్వాల్సిన బాధ్యత మన పై ఉందని వెంటనే గ్రావెల్ తోలించి మార్గాన్ని బాగు చేయాలన్నారు. వచ్చే నిధుల్లో సిసి రోడ్డు ఏర్పాటు



చేస్తానన్నారు. అనంతరం వచ్చే మార్గంలో ఆశా వర్కర్లు మిడ్ డే మిల్స్ సిబ్బంది ధర్నా చేస్తుండగా వారి వద్ద ఆగి సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి ఎంపీపీ, జెడ్పీటీసీ, దమ్మపేట జెడ్పీటీసీ, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, మండల నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం:ఎమ్మెల్యే హరిప్రియ

**ఇల్లందు, అక్టోబర్ 02 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సోమవారం ఇల్లందు శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాసి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన ఘనత జాతిపిత మహాత్మాగాంధీ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వరరావు, కామేపల్లి మండల అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు, ఇల్లందు మండలం అధ్యక్షుడు శీలం రమేష్, కామేపల్లి మండల రైతుబంధు అధ్యక్షుడు, ఆంటోనీ అచ్చయ్య, గార్ల మండలం రైతుబంధు అధ్యక్షుడు పోనుగంటి రాధాకృష్ణ,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఎస్కే



పాషా, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్, ప్రచార కార్యదర్శి రాచపల్లి శ్రీను, ఇల్లందు మండల కోఆప్షన్ సభ్యులు ఘాజి, మండల నాయకులు మూడు హనుమాన్ మైనార్టీ నాయకులు ఎస్కే చాంద్ పాషా,సర్దార్,యువజన నాయకులు పాలడుగు రాజశేఖర్,సుమన్ తుంగపల్లి మహేష్ ,మల్లేష్ పాల్గొన్నారు..



## బోయినపల్లి పెద్ద సుబ్బారావు పార్థివదేహానికి నివాళులర్పించిన తుమ్మల,పొంగులేటి, తాటి

**అన్నపురెడ్డిపలి, అక్టోబర్ 2( మనం న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బోయినపల్లి పెద్ద సుబ్బారావు గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ జడ్పిటిసి కొనకళ్ళ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు వనమా గాంధీ, గోవింద రెడ్డి, మాజీ ఎంపీపీ బాలు, ఊగంటి గోపాలరావు, నల్లమోతు రమణ, పర్స వెంకట్, భోజయ్య నాయక్, కృష్ణ, సురేష్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి , సారేపల్లి శేఖర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...





## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుబ్బారావు పాడే మోసిన ఎంపీ నామ

### అంతిమయాత్రలో పాల్గొని కడసారి కన్నీటి వీడ్కోలు

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 2 మనం న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండలం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయినపల్లి వెంకట సుబ్బారావు గుండెపోటుతో మృతి చెందటం పట్ల బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి చెంది కన్నీళ్లపర్వతమయ్యారు. స్వయంగా సుబ్బారావు పాడే మొయ్యడంతో పాటు అంతిమయాత్రలు పాల్గొని కడసారి అంతిమ వీడ్కోలు పలికారు. సుబ్బారావు మరణం తెలుసుకున్న వెంటనే హుటా హుటిన అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి వచ్చి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి సుధాకర్ రావు, చంద్రుగొండ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వరరావు, వీరబోయిన వెంకటేశ్వరరావు, వేముల హరీష్ రావు, సన్నేపల్లి సుధాకర్ రావు, మామిళ్ళపల్లి రామారావు, కట్టా శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరవెండి పంచాయతీకి 'లైట్ హౌజ్' పురస్కారం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి పంచాయతీకి 'లైట్ హౌజ్' పురస్కారం లభించింది. దేశవ్యాప్తంగా 75 పంచాయతీలను ఈ విభాగంలో ఎంపిక చేయగా తెలంగాణా లోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో



నాలుగు పంచాయతీలు ఉండగా వాటిలో ఇరవెండి ఒకటి. రాష్ట్రం లోనే ఈ పురస్కారానికి ఎంపికైన మొదటి పంచాయతీ గా ఇరవెండి నిలిచింది. ఈ పురస్కారానికి మొత్తం నాలుగు అంశాలు ప్రాతిపదికగా తీసుకున్నారు. వీటిలో ఓడీఎఫ్, ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగు నీటి నిర్వహణ, పారిశుద్ధ్యం ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన నాలుగు అంశాలను త్వరితగతిన పూర్తి చేయడంతో ఈ గుర్తింపు లభించింది. సోమవారం ఇరవెండి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో అధికారుల సమక్షంలో ఈ పురస్కారాన్ని ప్రకటించారు. లైట్ హౌజ్ సాధించడంలో సారపాకలోని –ఐటీసీ కర్మాగారం చేసిన కృషిని ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇరవెండి సర్పంచి కొర్సా లక్ష్మి, కార్యదర్శి దివ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, ఐటీసీ అడ్మిన్ అధికారి చెంగల్రావు, ఎంఎస్కే అధికారి జయప్రకాష్, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్ రేవతి, ఎంపీవో సునీల్ కుమార్, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, స్థానికులు తాళ్లూరి రాధాకృష్ణ, మాడపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తన తో మెలగాలి'

### ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**ఇల్లందు, అక్టోబర్ 02 (మనం న్యూస్):** ఇల్లందు సబ్ జైల్లో సోమవారం మహాత్మా గాంధీ జయంతి, ఖైదీల దినోత్సవం పురస్కరించుకొని, ఇల్లందు సబ్ జైల్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి రోజే ఖైదీల దినోత్సవం గా జరుపుకుంటున్నామని, నేరా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైదీలు సత్ప్రవర్తన తో ఉండి, పుస్తక పఠనం కోసం జైలు లైబ్రరీ ఉపయోగించుకోవాలని సూచించారు. మీలో మార్పు మీ ద్వారానే రావాలని ఒకరు చెబితే వచ్చేది కాదని అన్నారు. అనంతరం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖైదీల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన ఖైదీలకు బహుమతులు తో పాటు పండ్లు ఫలాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ కరుణాకర్, జైల్ సూపర్డెంట్ చంద్రశేకర్. జై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు రూ. 18 వేల గౌరవ వేతనం ఇవ్వాలి : భూక్యా దళ్‌సింగ్ నాయక్

**ఇల్లందు, అక్టోబర్ 0 2 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ టేకులపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమ వారం ఆశా కార్యకర్తలు అంగన్వాడీ ఉద్యోగులు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరాన్ని ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు జల్ సింగ్ నాయక్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం



ఇవ్వాలని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరం చేయాలనీ డిమాండ్ చేశారు. కరోనా సమయంలో దేవతల్లా కనిపించిన ఆశా కార్యకర్తలకు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం నుంచి కనీస స్పందన రాలేదన్నారు. కనీసం గౌరవ వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు అంగన్వాడీ ఉద్యోగులకు సామాన పనికి సామాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్,హరికిషన్ ,రమణ ,రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మెటీరియల్ టి షరట్స్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 2 (మనంప్రతినిధి):** క్రీడా మెటీరియల్, టి షరట్స్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఎంపిడివోలను, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. క్రీడా సామగ్రి, టి షరట్స్ పంపిణీ ప్రక్రియపై చేపట్టాల్సిన చర్యలపై సోమవారం నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్బహించి పంపిణీ ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల వారిగా 746 క్రీడా ప్రాంగణాల్లో క్రీడా సామగ్రి, టి షరట్స్ పంపిణీకి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పంపిణీ చేసేందుకు. రానున్న మూడు రోజుల్లో పంపిణీ చేసేందుకు షెడ్యూల్ తయారు చేయాలని చెప్పారు. తెలంగాణకు క్రీడా ప్రాంగణాలల్లో క్రీడా కారులు ఆటలు ఆడుకునేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు.ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రజా ప్రతినిధులను మెటీరియల్ పంపిణీలో భాగస్వాములను చేయాలని చెప్పారు. సామగ్రి సేఫ్ కస్టడీలో భద్రపరచాలని చెప్పారు. స్టాకు ఎంట్రీ పకడ్బందీగా నమోదులు చేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్రీడా సామగ్రి పంపిణీ వివరాలు రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. పండుగ వాతావరణంలో క్రీడా సామగ్రి పంపిణీ జరగాలని చెప్పారు. రానున్న మూడు రోజుల్లో అన్ని మండలాలతో పాటు మున్సిపాల్టీలలో పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని చెప్పారు. స్పోరట్స్ కిట్స్ పంపిణీ చేయుటకు ఎంపిడిఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. మూడు రోజుల్లో పంపిణీ చేయాలని చెప్పారు. మంగళవారం నుండి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా నియోజకవర్గ శాసనసభ్యులతో పంపిణీ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మెటీరియల్ పంపిణీ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, జడ్పి సీఈవో విద్యాలత, డిపిఓ రమాకాంత్, జిల్లా క్రీడల అధికారి పరందామ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ టికెట్ మాధవి రెడ్డికి ఇవ్వాలని ప్రదర్శన



**కూసుమంచి అక్టోబర్ 2(మనం న్యూస్):** కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన రామసహాయం మాధవి రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి టికెట్ ఇవ్వాలని కోరుతూ పాలేరు నుండి కూసుమంచి దాకా పాదయాత్ర నిర్వ హించారు. ఈ పాదయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నటువంటి మాధవి రెడ్డి కుటుంబానికి టికెట్ ఇచ్చి అవకాశం కల్పించాలని కోరారు. మాధవి రెడ్డి మామ రామసహా యం భుజంగారెడ్డి కూసుమంచి మండల ఎంపీపీగా పోటీ చేసి గెలిచినారు, జడ్పిటిసి గా పని చేసినారు. కాంగ్రెస్ పార్టీ కోసం సర్వం ధారబోసి ,అనేక సేవలు చేసినారని పేర్కొన్నాను. మాధవి రెడ్డి పాలేరు గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి ,అనేకమంది ప్రజలకు సేవ చేసినారని ,గత నాలుగు సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాల వారికి , నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు సేవ చేస్తున్నారని తెలిపారు. అధిష్టానం ఆలోచించి సీటు ఇవ్వాలని కోరారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో 4 మండలాల నుండి మహిళలు, కార్యకర్తలు ,నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆఫీసుద్దీన్, రామసహాయం మాధవి రెడ్డి, దండా సత్యనారాయణ, బండారుపల్లి శ్రీనివాస్, ఉల్లూజు తిరుమలేశ్, మాజీ జడ్పిటిసి మీసం ముత్తయ్య, మునగంటి రాములు, ఆలేటి రాంబాబు, కొండ శ్రీనివాస్, అంబాల లింగయ్య , మొక్క ఉపేందర్ , దండుగల నరసయ్య, బత్తుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**కారేపల్లి, అక్టోబర్ 2 (మన న్యూస్):** కొన్ని ఏళ్లుగా దేశాన్ని రాష్ట్రాన్ని పాలించిన పాలకులు ఎప్పుడు చూసారని, భారతీయ జనతా పార్టీతోనే గిరిజనులకు సముచిత స్థానం లభించిందని ఖమ్మం జిల్లా ఆ పార్టీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. పాలమూరులో బహిరంగ సభ సందర్భంగా సమ్మక్క సారక్క పేరుతో 900 కోట్ల వ్యయం తో గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన నేపథ్యంలో సోమవారం కారేపల్లి లోని బిజెపి కార్యాలయంలో చిత్రపటానికి మండల భాజపా శ్రేణులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తర్వాతనే దేశం అభివృద్ధి పథంలో దూసుకుని పోయిందన్నారు. ఖమ్మం జిల్లాలోనే సుమారు 12,500 కోట్ల రూపాయలతో హైవేల నిర్మాణాలు చేపట్టిందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఏ పార్టీకి రాని ఆలోచనతో గిరిజనులను దేశ అత్యున్నత పీఠంపై కూర్చొబెట్టే విధంగా బిజెపి తీసుకున్న నిర్ణయంతో గిరిజనులకు ఇస్తున్న ప్రాధాన్యం యావత్ దేశానికి తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భూక్య శ్యామ్ రాథోడ్, జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, మండలాధ్యక్షుడు ధనసరి శ్రీను, నాయకులు తురక నారాయణ, నెల్లూరు కోటేశ్వరరావు, బీపీ నాయక్, రవి రాథోడ్, ప్రవీణ్, సరస్వతి, సుజాత, వినోద్, మల్లేష్, రామ్మూర్తి, భాస్కర్, రమేష్, మాన్సింగ్, జిత్తానాయక్, శ్రీకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించాలని మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 2 (మనం న్యూస్):** మండలంలో మధ్యాహ్న భోజన కార్మికులు నాలుగో రోజు సమ్మె లో మోకాళ్ళ పైన నిలబడి తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని చేతులు జోడించి తెలంగాణ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వసపంగు వీరన్న మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులు మొత్తము మధ్యాహ్న భోజన కార్మికుల ఎకౌంట్లో పడే అంతవరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్ పద్మ గొడుగు ముత్తమ్మ ఎం పద్మ ఎన్ ఉప్పమ్మ ఎస్ కే మైలు నన్నే బి పి జ్యోతి పుష్పవతి మంగమ్మ తదితరులు సమ్మెలో పాల్గొన్నారు

# సింగరేణి కంపెనీ స్థాయి క్రీడలు ఘనంగా నిర్వహించాలి



**ఇల్లందు, అక్టోబర్ 02 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ అండ్ బాడీ బిల్డింగ్ టోర్నమెంట్స్ ప్రారంభం ఉందని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ సోమవారం తెలి పారు. వర్క్ పీపుల్ స్పోరట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో సి.ఇ.ఆర్ క్లబ్, జెకె కాలనీ నందు అక్టోబర్ 4, 5 తేదీలలో కంపెనీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ టోర్నమెంట్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి. సింగరేణి వ్యాప్తంగా (6)రీజియన్ లెవల్ లో ఎంపిక అయిన క్రీడాకారులు ఇల్లందు ఏరియాలో జరిగే కంపెనీ స్థాయి పోటిలలో పాల్గొంటారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా లెవెల్ కు సెలెక్ట్ అవుతారని తెలిపారు. ఇతర ఏరియా నుండి వచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పర్సనల్, సివిల్, వర్క్ షాప్ విభాగాల అధికారులకు ఆదేశాలుజారీచేసారు.

# ఇల్లందు ఏరియా లోని స్టోర్ నందు స్వచ్ఛతా కార్యక్రమం



**ఇల్లందు, అక్టోబర్ 2(మనం న్యూస్) :** భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 02 వ తారీఖు నుండి 31 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించ బోయే స్వచ్ఛతా కార్యక్రమము 3.0 భాగంగా ఆఫీసుల నందు ఆదివారం సి ఎస్ పి ఇల్లందు ఏరియా లోని స్టోర్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా ఏరియా జి.యం జాన్ ఆనంద్ హాజరైనారు. చుట్టూ ఉన్నపరిసరాలనుపరిశుభ్రపరచుకోని, సుందరికరించుకోవాలని, గనుల నందు ఉండే స్క్రాప్ ను కూడా తీసివేయాలని జిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం మల్లారం మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, ఏజీఎం ఐడి యం.గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజీఎం వర్క్ షాప్ విజయ శేఖర్ బాబు, డీజీఎం సివిల్ రవికుమార్, ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, నాగేశ్వరరావు, కలోటియ, వీర నాయక్ పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**బోనకల్, అక్టోబర్ 2(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ హింస మార్గాన్ని కాకుండా అహింస మార్గం ద్వారా శాంతియుతంగా భారత దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ పార్లమెంటరీ రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు తూము పురుషోత్తమరావు, ఎస్సీ సెల్ మండల సభ్యులు ఎస్ పోగు నాగేశ్వరరావు టిఎన్టియుసి మండల అధ్యక్షుడు మండిపూడి గోర్కే,రావినూతల గ్రామ శాఖ కార్యదర్శి వట్టి కొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



**ఏన్కూరు, అక్టోబర్ 2(మనం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని మదన్ లాల్ క్యాంపు కార్యాలయంలో దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ నామ వెంకయ్య, నాయకులు యండ్రాతి మోహన్ రావు, ఏరువ నవీన్, చీటి కోటేశ్వరరావు, పూర్ణకంటి నాగరాజు, బట్టు హనుమంత రెడ్డి, ఇసనపల్లి కృష్ణ, లక్ష్మణరావు, షేక్ నజీర్, వంశీ, నరేష్, శ్రీను, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు సమ్మెకు బీఎస్పీ మద్దతు

**ఏన్కూరు, అక్టోబర్ 2(మనం న్యూస్):** తమ సమస్యల పరిష్కరించాలని ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ సోమవారం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ ఏన్కూరు మండల అధ్యక్షుడు యంగల నరేష్ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ ఇంచార్జ్ బానోతు రాంబాబు నాయక్ 8వ రోజు సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ.. కరోనా టైంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిస్వార్థంగా సేవ చేశారని, ఈ ప్రభుత్వం ఆశా వర్కర్ల శ్రమను దోపిడీ చేసిందని దుయ్యబట్టారు. ఆశ వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, శ్రమకి తగ్గ వేతనం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల అధ్యక్షురాలు దేవరకొండ నిర్మల, ఉపాధ్యక్షురాలు కొంగల లలిత, నాయకులు మోషే, శరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# లింగాల కరుణమ్మ కు నివాళులర్పించిన మల్లు భట్టి విక్రమార్క

**మధిర, అక్టోబర్ 2(మనం న్యూస్):**జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తల్లి కరుణమ్మ శనివారం పరమ పదించారు. వైరా మండలం కోస్తాల గ్రామం స్వగృహము నందు కరుణమ్మ భౌతికకాయాన్ని మల్లు భట్టి విక్రమార్క సందర్శించి నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# టిడిపి నిరాహార దీక్ష

**కారేపల్లి, అక్టోబర్ 2 (మన న్యూస్):** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి లోని బస్టాండ్ సెంటర్లో నిరాహార దీక్ష చేపట్టారు. మొదటగా కారేపల్లి బస్టాండ్ సెంటర్లోని గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే చంద్రబాబును విడుదల చేయాలన్రాఉ. తెలుగుదేశం నాయకులు చేపట్టిన నిరాహార దీక్షకు కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యండి యాకూబ్ అలీ, కంచి రమేష్, చిన్ని శ్రీనివాసరావు, దుగ్గినపుడి కొండల్ రావు, గంగరబోయిన శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, వేమూలురి కోటాచారి, భాస్కర్రావు, యం మోహన్రావు, బి ముఖర్జీ, అలెం వెంకటేసశ్వర్లు, మంగిలాల్, వెంకటేశ్, యం వెంకటేస్వర్లు, సిహెచ్ రామారావు, వై మధు, ఉన్నం నాగేశ్వర్రావు, బి రాంబాబు, యస్ సైదయ్య, జి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అఖిలపక్ష నాయకులు తలారి చంద్ర ప్రకాష్, బోడ మోహన్ కృష్ణ, వై ప్రకాష్, గడ్డం వెంకటేశ్వర్లు, ధారావత్ బద్రు నాయక్, వాంకుడోత్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జాతిపితకు ఘనమైన నివాళి

**మధిర, అక్టోబర్ 2(మనం న్యూస్)**:మధిర డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు స్థానిక భరత్ స్కూల్ నందు నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మా అధ్యక్షులు రామ్ చందర్ మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాలవేసి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ , ట్రేజరర్ శ్రీ భాస్కర్ ,భరత్ విద్యాసంస్థలు అధినేత శీలం వెంకటరెడ్డి ,శ్రీ నిధి స్కూల్ కరస్పాండంట్ బి అంజన్ బాబు , శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ బి సూర్య నారాయణ,కరస్పాండెట్లు జల్లా కృష్ణారావు ,సత్యనారాయణ,వెంకటనారాయణ పాల్గొని ప్రసంగించారు.



# రఘునాధ గూడెంలో దళిత బంధు సంబరాలు

## కెసిఆర్ కేటీఆర్ సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం

**కల్లూరు టౌన్, అక్టోబర్ 2(మనం న్యూస్):** మండల పరిధిలోని రఘునాథ గూడెం ఎస్సీ కాలనీ నందు దళితులందరూ కలసి దళిత బందు సంబరాలు ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి సభలో కేటీఆర్ ఇచ్చిన హామీ, జీవో కాపీ 16 తో దళిత బందు ప్రతి కుటుంబానికి వర్తించేలా ప్రకటించినందుకు కేసీఆర్,కేటీఆర్ ఎమ్మెల్యే సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం,పూలాభిషేకం చేశారు. 40 సంవత్సరాలు గా ఎస్సీ కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్న రోడ్డు చూసి చెలించిన ఎమ్మెల్యే సండ్ర 35 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మించడం, దళితవాడలో ఉన్న అంతర్గత రోడ్లన్నీ సిసి రోడ్లు చేసినందుకు అలాగే 25 లక్షల రూపాయలతో రీడింగ్ హాలు నిర్మిస్తున్నందుకు మీకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండి నరసింహారావు ఉపాధ్యక్షులు భాస్కరరావు



వార్డు మెంబర్ జానపాటి మాధవి అప్పారావు,రామారావు,రోజ్ వేణు,రాజారత్నం,రాము రమేష్,రాజయ్య మల్లేష్ విశ్వేశ్వరరావు అబ్రహం కనకయ్య కృష్ణయ్య వీరస్వామి వెంకట దాసు రవిలు దళితవాడ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు నిరాహార దీక్షకు మద్దతుగా ఎర్రుపాలెంలో దీక్షలు

**ఎర్రుపాలెం, అక్టోబర్ 2(మనం న్యూస్):** చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైల్లో చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా ఎర్రుపాలెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దోమందుల సామేలు ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేశారు.ముందుగా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి గూడూరు వెంకటేశ్వర రెడ్డి దోమందల సామేలు గోసు రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా గూడూరు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో చంద్రబాబు నాయుడు అహింసా మార్గంలో చేస్తున్న నిరాహార దీక్షతో న్యాయం గెలుస్తుందని అన్నారు. సామేలు మాట్లాడుతూ ప్రజా పరిరక్షణకు నిరంతరం పాటుపడిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. ఎంతమంది ఎన్ని కుయుక్తులు చేసిన మచ్చలేని చంద్రునిల కడిగిన ముత్యముల చంద్రబాబు కేసుల నుండి బయటకు వస్తారని



అన్నారు.ఈ దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కడియం శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీను,గుడేటి బాబు,యేసు రత్నం,జనసేన పార్టీ నాయకులు మిరియాల నాగేశ్వరరావు,వేమ వేడుకొండలు సంఘీభావం తెలిపి దీక్షలో కొద్దిసేపు కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యవారిగూడెం గ్రామ సర్పంచ్ గోసురామారావు, వాసిరెడ్డి శివకుమారి, గిరిజాల సత్యనారాయణ శీలం నాగిరెడ్డి,వరికూటి రవి,ఎస్కే లాలు, వెలిజబెత్ రాణి,వేముల పద్మ,వీరమాచినేని వెంకటకృష్ణారావు, నన్నపనేని రామారావు, ఎర్రమల కిషోర్ రెడ్డి,బి సత్యనారాయణ రెడ్డి,పెద్ద గోపరం తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.




# మీడియా హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ సభ్యులు పప్పుల శ్రీనివాసరావు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 2 (మనం న్యూస్):** ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబంగా గుర్తింఛబడిన జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని టియుఢబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కమిటీ సభ్యులు పప్పుల శ్రీనివాసరావు, అన్నారు. సోమవారం ఐజెయు, పిలుపులో భాగంగా మండల పరిధిలోని సుబ్లేడ్, గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తొలితరం జర్నలిస్ట్ గా పనిచేసే అసులు బాసిన అమరవీరుడు షోయబుల్లాఖాన్, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి వినతి పత్రం అందజెసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పప్పుల శ్రీనివాసరావు, మాట్లాడుతూ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేటెడ్, ఇవ్వాలని రైల్వే పాస్, లను పునరుద్ధరించాలని వారు అన్నారు. మరియు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ళ స్థలాలు వెంటనే మంజూరు చేయాలి. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే (ఐజేయు) నాయకులుమే కల నాగరాజు కూరపాటి విజయ్ కుమార్, గుజ్జ.రామకృష్ణ, నవిలే బాబు ,గాదరి బాబు, కామల్ల వీరయ్య, పోలెపొంగు వెంకన్న, వై నాగరాజు, గొర్రెపాటి శ్రీశైలం, మేకల నాగరాజు, గోవింద్ వెంకట్, బోడపట్ల సతీష్ ,పుల్లూరి ప్రభాకర్, ఎస్ వేణు, కొత్తపల్లి వెంకన్న, పాల్గొన్నారు.



# సబ్ జైల్ నందు ఖైదీల సంక్షేమ దినోత్సవం

**మధిర, అక్టోబర్ 2(మనం న్యూస్):** మధిర సబ్ జైల్ నందు అక్టోబర్–2 గాంధీ జయంతి మరియు ఖైదీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా లో ముఖ్య అతిధి గా మధిర అడిషనల్ జేఎఫ్ సిఎం , జూనియర్ సివిల్ జడ్జ్ కార్తిక్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ అహింస వాదం వల్ల వాళ్ళు చరిత్రలో మహనీయులు గా మిగిలారని మీరు కూడా మీ ప్రవర్తన లో మార్పు తెచ్చుకొని మంచి పౌరులుగా జీవించాలని అన్నారు. ఖైదీల సంక్షేమం కోసం రాజ్యాంగం లో అనేక సహాయ సౌకర్యాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ దీన్ని వినియోగించుకొని ప్రతి పౌరుడు న్యాయ సహాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జైళ్ల శాఖ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అహ్వానితులు గా మధిర తాసిల్దార్, డాక్టర్ వెంకటేష్, జైల్ సిబ్బంది మరియు సభాద్యక్షులు గా జైల్ పర్యవేక్షణ అధికారి కుటుంబరాజు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్న సర్పంచ్ చెన్నా మోహన్



**కూసుమంచి, అక్టోబర్ 2(మనం న్యూస్):** కూసుమంచి గ్రామంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామ సర్పంచి చెన్న మోహన్రావు పాలకవర్గం సభ్యులు పంచాయతీ కార్యదర్శి తో సహా అందరూ కలిసికట్టుగా సత్వరమే సమస్యలు పరిష్కరిస్తున్నారు. దీంతో కూసుమంచి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి సమస్య, కరెంటు సమస్య ,వీధిలైట్ల సమస్య, పారిశుద్ధ్య సమస్య, ఆగింగు కొట్టించడం , దోమల మందు స్ప్రే చేయించడం, వీధి వీధిలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, ప్రజలందరూ ఆరోగ్యవంతంగా సుఖసంతోషాలతో ఉండటం కోసం, నిత్యం గ్రామ ప్రజలం గురించి ఆలోచిస్తూ పనిచేస్తున్న గ్రామ సర్పంచి చెన్నై మోహన్ రావుకు పాలకవర్గ సభ్యులు సలవాది వేణు , కందుల వెంకన్న ,పిల్లి సీత, తంగెల చంద్రయ్య, ఆడకు వీరభద్రం, ఉపసర్పంచి అరవపల్లి రాంబాయమ్మ,, బుర్ర లక్ష్మి , పంచాయతీ కార్యదర్శి శంకర్ , తదితరులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తున్నందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా గాంధీ జయంతి



**తిరువలాయపాలెం, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కలలను నెరవేర్చి దిశగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలన కొనసాగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ల అంబేద్కర్, స్థానిక సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బందులు పాల్గొన్నారు.

## పాలకుల విధానాలతో గాంధీ ఆశయాలకు సమాధి



**కారేపల్లి, అక్టోబర్ 2 (మన న్యూస్):** పాలకుల విధానాలతో గాంధీ ఆశయాలు సమాధి అవుతున్నాయని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం వర్తక సంఘం భవన ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పని చేస్తుంటే నేటి పాలక ప్రభుత్వాలు వాటికి విరుద్ధంగా పెట్టుబడిదారీ విధానాలతో కార్పొరేట్ల కోసం పనిచేస్తుందన్నారు. గ్రామ స్వరాజ్యం సాధించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, వాంకుడోత గోపాల్ నాయక్, తాజుద్దీన్ తదితరులు పాల్గన్నారు.

## లింగాల కరుణమ్మ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, అక్టోబర్ 02(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తల్లి కరుణమ్మ(74) మృతి మృతి చెందగా వైరా మండలం కొస్టాల గ్రామంలోని వారి నివాసంలో ఉంచిన ఆమె పార్థివదేహాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సందర్శించి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుమారులు లింగాల కమల్ రాజ్, లింగాల రవి కుమార్ కుటుంబాలను ఓదార్చారు. ఆయన వెంకట వెంట తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డేం వీరమోహన్ రెడ్డి తదితులున్నారు......

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### గాంధీ విగ్రహానికి టీయుడబ్ల్యూజే(ఐజేయు) వినతి

**మధిర, అక్టోబర్ 2 ( మనం న్యూస్):** ప్రజాస్వామ్య వ్యవస్థలో మూల స్తంభంగా ఉన్న మీడియా రంగాన్ని పరిరక్షించాలని దేశవ్యాప్త జర్నలిస్టుల రక్షణ సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఇచ్చిన పిలుపు మేరకు గాంధీ జయంతి ని పురస్కరించుకొని సోమవారం మధిరలో జర్నలిస్టులు మహాత్ముని విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామోజీ యోగేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు మక్కెన నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన జర్నలిస్టులకు వర్తింపజేయాలని రైల్వే పాసులు, జర్నలిస్టు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగాన్ని పరిచే చర్యలను తక్షణమే విరమించుకోవాలని ఆ దిశగా ప్రభుత్వాలకు హితవు చెప్పాలని మహాత్మునికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జర్నలిస్టులు నాళ్ళ శ్రీనివాసరావు, మువ్వ రామకృష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు,దుబాసి రాజేష్, మనం



అరుణ్, ఎడవల్లి శ్రీధర్, రామ్ గంగాధర్, సీతారాములు, అర్జున్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో జాతీయస్థాయి గుర్తింపు

**కారేపల్లి రూరల్, అక్టోబర్ 2 (మన న్యూస్):** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ కనపరిస్తే జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామ నాయక్ అన్నారు. సింగరేణి మండలం ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని వైరా డివిజన్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలు ఎంపికలు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి సోమవారం వైరా ఏ టి డి ఓ జహీరుద్దీన్ ప్రధానోపాధ్యాయులు నామానాయర్, సీతారాంపురం గ్రామ సర్పంచ్ మారు సక్రనాయక్, పిడి నెహ్రూ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. నేడు జాతీయస్థాయిలో వీర ప్రఖ్యాతలు పొందిన ఎందరో క్రీడాకారులు గ్రామీణ ఐలో ప్రతిభ చూపిన వారే అన్నారు. ఈ క్రీడల్లో 4 బాలికల పాఠశాలల నుండి 108 మంది బాలికలు, 25 బాలుర



పాఠశాలల నుండి 115 మంది బాలురు పాల్గొన్నారు. డివిజన్ స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు జోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానిక వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిడి, పిఈటిలు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

**కారేపల్లి, అక్టోబర్2 (మనం న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కారేపల్లి లో సోమవారం మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కలలను నెరవేర్చి దిశగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎంపీటీసీ భూక్య సోని జంలా, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బాణోత్ కుమార్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల



రోశయ్య, బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, ఎర్రబెల్లి రఘు, బాణోత్ కోటి, గుగులోత్ హారు, కల్తీ అరుణ్ కుమార్, సతీష్, గ్రామశాఖ లు బాణోత్ వీరన్న(చక్రం), అంగోత్ మత్రు, అదేర్ల రామారావు, కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించిన ఐజేయు యూనియన్

**సత్తుపల్లి, అక్టోబర్ 02(మనం న్యూస్) :** టియూడబ్ల్యూజే(ఐజేయూ) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు ,ఇండ్లు, అర్హత కలిగిన విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు, రైల్వే పాసుల సాధనలో భాగంగా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఖాదర్ బాబా ,జిల్లా నాయకులు రంగు అజయ్ కుమార్, దేవాదానం(దేవా), బీవి రామారావు గురవయ్య,, డివిజన్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కల్వకొలను సతీష్, కోట అశోక్ రాజా, సాయి, కె.సుధాకర్, ఐ



శ్రీనివాసరావు, గోదా విష్ణు, రాంబాబు, త్రిమూర్తులు, రామకృష్ణ, భారత్ టుడే రామారావు, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కాగడాల ర్యాలీ



**మధిర, అక్టోబర్ 2(మనం న్యూస్):** తెలంగాణ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మధిర అంబేద్కర్ సెంటర్లో కాగడాలతో ర్యాలీని నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ నారా బ్రాహ్మణి , భువనేశ్వరి పిలుపుమేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా సత్యమే విజయతే అనే కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నుండి మధిర తాహసీల్దార్ కార్యాలయం వద్ద తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ అభిమానులు నిర్వహించిన అనంతరం మధిర అంబేద్కర్ సెంటర్ నందు కాగడాలతో నిరసన తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, చేరుకూరి కృష్ణారావు, రాయ కోటేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు , మార్నేడి పుల్లారావు, చెరుకూరి నాగార్జున, మేడ వెంకటేశ్వరరావు, గుర్రం సుబ్బారావు, మల్లాది శివ, వాసిరెడ్డి ఈశ్వర్ రావు, ఎర్రం వెంకటకృష్ణ , అనుములు సతీష్ , గూడెల్లి నాగయ్య, ముద్వా రాజేష్, చటారి రమాదేవి, అమరనేని అనిల్ కుమార్, జమ్ముల కోటేశ్వరరావు, వల్లాపురి వెంకటేశ్వరరావు, నాగలవంచ శ్రీనివాసరావు, చటారి ముసలి, ఎలమంచిలి శివ , బెజ్జం రాయప్ప ,లాయర్ నెల్లూరి రవి, వాసిరెడ్డి ఉపేంద్ర ,ఎన్టీఆర్, బాబు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, అక్టోబర్ 02(మనం న్యూస్) :** జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మున్సిపల్ ఆవరణములో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సుజాత, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, వార్డ్ కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ బాషా, గుండ్ర రఘు, మేకల నరసింహారావు భవాని, నడ్డి ఆనందరావు జమలమ్మ, మట్ట ప్రసాద్, తడికమల్ల ప్రకాశరావు, కంటే నాగలక్ష్మి అప్పారావు,, కో ఆప్షన్ సభ్యురాలు రూతు క్రిస్టియాన్ యా, టిఆర్ఎస్ యువజన నాయకుడు వల్లభనేని పవన్, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## దేవకరుణమ్మకు కలెక్టర్ నివాళి



**వైరా రూరల్, అక్టోబర్ 2(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ తల్లి దేవకరుణమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లు భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## నగరానికి సమాంతరంగా రఘునాధపాలెం అభివృద్ధి

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**రఘునాధపాలెం, అక్టోబర్, 02(మనం న్యూస్) :** అభివృద్దిలో ఖమ్మం నగరానికి సమాంతరంగా రఘునాథ పాలెం మండలాన్ని అభివృద్ధి పరచడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం రూ.1.06 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను, రూ.84.50లక్షలతో నిర్మించిన 24-సీసీ రోడ్ల ను, ఎస్‌డిఎఫ్ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్స్, జిపి ఫండ్స్ నిధులు రూ.7లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన హరితహారం నర్సరీ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంగా నామకరణం చేసిన తరువాత మండలంకు మహర్దశ వచ్చిందని ఎన్నడూ లేని అభివృద్ధి సాధించి మోడల్ మండలంగా,మండల హెడ్ క్వార్టర్స్ గా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఖమ్మం నగరంకు కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ కనీస మౌలిక వసతులు లేకుండా ఉండేదని తానుఎమ్మేల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు మండలం కు ఒక స్వరూపం లేదు. ఒక్కో పని చేసుకుంటూ కోట్ల రూపాయలు మంజూరు చేసి ఇంతటి స్థాయికి తీసుకురాగలి గా మన్నారురఘునాథపాలెం గ్రామం కే రూ.83 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అన్ని ప్రధాన రోడ్లు వేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను ఉచితంగా అందించడం జరుగుతుందని ఈ విషయాన్ని రైతులందరూ గమనించాలిందిగా మంత్రి కోరారు.రైతులకు ఉచిత విద్యుత్, రైతు భీమ, రైతు బందు, ఎరువులు, ఇలా అనేక కార్యక్రమాలు రైతులకు అందిస్తున్నామన్నా రు.సంక్షేమంలో తెలంగాణ రాష్ట్ర దేశంలోనే నెంబర్ 1 గా నిలిచిందాని. పేదరిక నిర్మూలనలో, సంక్షేమ పథకాల అమలులో దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందనిరాష్ట్రంలోప్రతీ మనిషికి, ప్రతి కుటుంబానికి ఏదో రకంగా సంక్షేమ పథకం అందేలా చూసిన ఘనత మా ప్రభుత్వానిదే.రైతు బంధు, బీమా లాంటి పథకాలే గాకుండ,మైనారిటీలకు షాదీ ముబారక్ పథకంతో పాటు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నాం.గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి ప్రస్తుతం రఘునాదపాలెం మండలంలో చూస్తున్నారకార్యక్రమం లో డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, జడ్.పి.టీ.సి. ప్రియాంక, ఎం.పి.పి.గౌరీ, డి.సి ఓ విజయకుమారి, తహసీల్దార్ విల్సన్, ఎం.పి.డి.ఓ.రామకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెవిపిఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 2 (మనం న్యూస్):** రాష్ట్రంలో దళిత హక్కుల కోసం నిరంతరం పనిచేసే కెవిపిఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేవీపీ జెండాను కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పొకెట్ల సత్యనారాయణ ఆవిష్కరించారు అనంతరం నాగటి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పొకెట్ల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పైన దళితుల హక్కుల పైన నిరంతరం పోరాటాలు చేసి అనేక ఉద్యమాలు చేసి విజయాలను సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్ము శ్రీను మట్టి దుర్గాప్రసాద్ నాగటి సురేషు మండల అధ్యక్షులు సోమపువ్వు రాము బచ్చలకూర రాములు రవి తదితరులు పాల్గొన్నారు

## మీడియా హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే



**నేలకొండపల్లి, అక్టోబర్ 2(మనం న్యూస్):** ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంబంగా గుర్తింపబడిన జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో ఐజెయు పిలుపులో భాగంగా స్థానిక పెట్రోలు బంకు వద్ద గాంధీ విగ్రహానికి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు పివి నాగిరెడ్డి, జిల్లా నాయకులు ఎస్వీ కర్ణ, మండల నాయకులు రేగూరి శ్రావణ్, వడ్డముడి వెంకటేశ్వర్లు, పి శ్రీనివాసరెడ్డి, పివి సాగర్, తేజావత్ గిరి, మల్లేబోయిన ఉపేందర్, మామిడి ప్రవీణ్, మైసా శ్రీనివాసరావు, మారేపల్లి రాందాసు, మల్లెల ఉపేందర్, కుక్కల ఆదాం, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు



**బోనకల్, అక్టోబర్ 2(మనం న్యూస్):** బిఆర్ఎస్ నుండి జల్లి యాకోబు మందా మదర్ లు మధిర శాసనసభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి బట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. దళిత బంధు సృష్టికర్త భట్టి విక్రమార్కకి భారీ గజమాలతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మినేని బాబు , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రమేశ్ ,బూత్ కమిటీ అధ్యక్షులు జట్టెం పుల్లయ్య, ఎస్సి సెల్ అధ్యక్షుడు దారెల్లి వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులూ మంద తిరుమలి,మంద వెంకటేష్ ఏసుపోగు బాలకృష్ణ, దాసరి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో మువ్వా కొండూరు



**సత్తుపల్లి, అక్టోబర్ 02(మనం న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణం పరిదిలోని మీసేవ కేంద్రం వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి కా ర్య క్ర మా న్ని నిర్వహించినారు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ మాజీ డిసిసిబి చైర్మన్ ,మేనిఫెస్టో కమిటీ కమిటీ మెంబర్ మువ్వ విజయబాబు, మాట్లాడుతూ, దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఉడతనేని అప్పారావు , గాదిరెడ్డి సుబ్బారెడ్డి , మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి , మందపాటి ముత్తా రెడ్డి, కొత్తూరు కోటేశ్వరావు , మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, దూదిపాల రాంబాబు, మందపాటి రవీంద్రారెడ్డి, మారుతి బాబురావు ,భోగి వీరస్వామి, పూచి గోవర్ధన్, నాగరాజు , మానస నాని, నాగళ్ళ భాస్కర్ , కాల్నేని ,సాయి, కాంతారావు , చారి , వెంకట్ నారాయణ రెడ్డి, పూచి రవి, సత్తనపల్లి సురేష్, అనిల్, కాలనీ రాజేష్ , పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## గిరిజన,యూనివర్సిటీ, పసుపు బోర్డు మంజూరుపై హర్షం

### మోడీ చిత్ర పటాని కి పాలాభిషేకం



**తొర్రూర్, అక్టోబర్ 02( మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పాలమూరు వేదిక గా జరిగిన బహిరంగ సభ లో తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను సఫలం చేస్తూ ములుగు లో గిరిజన యూనివర్సిటీ నిజామాబాద్ కేంద్రం గా అంతర్జాతీయ పసుపు బోర్డు మంజూరీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ రోజు తొర్రూర్ లో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బిజెపి గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజ్ కుమార్ ఆధ్వర్యం లో మోడీ చిత్ర పటాని కి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు పెదగాని సోమయ్యగౌడ్ మాట్లాడుతూ.,ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజల మనోభావాల ను,ఆకాంక్షల ను పరిగణలోకి తీసుకుని గిరిజన యూనివర్సిటీ,పసుపు బోర్డు మంజూరీ చేయడం జరిగింది అని తెలిపారు.తెలంగాణ ప్రజల ఇలవేల్పు,ఆరాధ్య దైవం అయిన సమ్మక్క–సారక్కల పుణ్య స్థలం లో మోడీ గిరిజను ల అభివృద్ధి,అభ్యున్నతి కై 900 కోట్ల తో గిరిజన యూనివర్సిటీ మంజూరీ చేయడం జరిగింది అని,దీని తో గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదువు కోవడానికి అనువు గా ఉంటుంది అని తెలిపారు.తెలంగాణ గిరిజను ల జీవితాల లో వెలుగులు నింపేందు కు మోడీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.దేశం లోనే పసుపు ఎక్కువ గా పండించే రైతులు అధికం గా ఉన్న,నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ లతో పాటు తెలంగాణ వ్యాప్తం గా ఉన్న పసుపు రైతుల చిర కాల స్వప్నాన్ని మోడీ అంతర్జాతీయ పసుపు బోర్డు మంజూరు చేసి సాకారం,చేశారని,తెలిపారు.అంతర్జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ రైతులకు చాల ఉపయోగకరం గా ఉంటుందని తెలిపారు.ఈ రెండు కార్యక్రమాల తో తెలంగాణ ప్రజల లో మోడీ పట్ల మరింత అభిమానం,గౌరవం పెరిగింది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ తెలంగాణ సంక్షేమం కోసం ఎలాంటి వివక్ష లేకుండ కృషి చేస్తూ అధిక నిధులు మంజూరు చేస్తూ అబివృద్ధి కి తోడ్పాటు ను అందిస్తూ ఆదుకుంటుంటే రాష్ట్రం లో కెసిఆర్ కుటుంబం మాత్రం మోడీ పై విషం చిమ్ముతూ విద్వేషాన్ని ఎగదోస్తూ రాజకీయ పబ్బం గడుపు తున్నారు అని తెలిపారు.ప్రదాని మోడీ ప్రజలు,రైతులు,గిరిజను లు,మహిళలు,యువత,విద్యార్థులు మద్దతు గా నిలిచి తెలంగాణ కు మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథం లో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమం లో బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు 15 వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్,జలగం రవి,గట్ల భరత్,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,కొండ యాకన్నగౌడ్,గుండా సురేష్,డి శ్రీరాం, వరుణ్, మధు,హరీష్, గణేష్,సురేష్,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రపు చర్చలు జరిపి అంగన్వాడీ టీచర్లను మోసం చేయవద్దు

### అక్టోబర్ 4న చలో హైదరాబాద్

### మహాత్మా గాంధీ విగ్రహానికి అంగన్‌వాడీలు వినతి



**తొర్రూరు, అక్టోబర్ 02 (మనం న్యూస్):** అంగన్వాడీ ఉద్యోగులు 23 రోజులుగా తమ హక్కుల సాధన కోసం నిరసన సమ్మె చేస్తుంటే కేసీఆర్ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఉందని... కెసిఆర్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీల హక్కుల సాధన కోసం 23వ రోజు నిరసన సమ్మెలో మహాత్మా గాంధీ సెంటర్లో అంగన్వాడి టీచర్ల డిమాండ్లను పరిష్కరించాలని వినతి పత్రాన్ని మహాత్మా గాంధీకి అందజేయడం జరిగింది కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిఐటియు, ఏఐటియుసి మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, గణపురం లక్ష్మణ్ సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఎందరో అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ధర్నాలు చేయడానికి ఆస్కారమే ఉండదని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ మాయమాటలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సమ్మెలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తూ నియంత పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పడం తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ నియంతృత్వ పోగడ మానుకొని అంగన్వాడీలతో చర్చలు జరిపి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలు నెల వేతనం వర్తింపజేసి.. అంగన్వాడీల డిమాండ్లను సత్వరమే పరిష్కరించలేని ఎడల అన్ని పార్టీలను ఏకం చేసి అన్ని కార్మిక సంఘాలతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. అంగన్వాడీలకు సిపిఐ,సిపిఎం నాయకులు మద్దతు:తెలిపిన పార్టీల నాయకులు అంగన్వాడీ ఉద్యోగులకు పోరాటాలకు సమస్యలు పరిష్కరించే అంతవరకు అండ దండాలు అందిస్తామని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో , సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి సుకన్య, నాయకులు లలిత, పద్మారాణి, అంగన్వాడీ టీచర్లు సిహెచ్ శైలజ, సురేఖ, సాంబలక్ష్మి, లత, ఆయాలు రామతార, సుభద్ర, స్వరూప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళి



పెద్దవంగర, అక్టోబర్ 2, (మనం న్యూస్),పెద్దవంగర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సర్పంచ్ లక్ష్మి రామచంద్రయ్య శర్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలుగురికి ఉపయోగపడని జీవితం వ్యర్థం, నలుగురితో పంచుకోని సంపద అనర్థం అని అన్నారు, నీ నుంచి సాయం పొందిన వారి కళ్ళల్లో వెలుగు అవుతావో, నీ చేతిలో దోపిడీకి గురైన వారి బతుకులలో చీకటి అవుతావో నిర్ణయించుకో, సేవ మంత్రాన్ని జపించిన వారి జీవితం ఆనందకరం అని గాంధీ వాదాన్ని ప్రజలకు వివరించారు, కావున గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని ఏ విధంగా అయితే సంపాదించి పెట్టాడో, మనందరం కూడా ఆయన యొక్క ఆశయాలను కొనసాగించాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎదునూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీరాం రాము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మహిపాల్, కార్యదర్శి వెంకన్న, నాయకులు లింగమూర్తి, బిక్షపతి, బక్కమ్మ, సిద్దు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

### గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మ హ బూ బా బా ద్ , అక్టోబర్2 (మనం న్యూస్):** మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో గాంధీ జయం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. మహబూబా బాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ పాత్ర కీలకమైనదని అన్నారు శాంతియుతంగా స్వతంత్ర పోరాటం నిర్వహించి భారతదేశానికి స్వాతంత్ర పోరాటంలో ముందు నడిచారని అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ పట్టణంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ సీజన్ 2 లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందించి వారిని గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ ప్రశంసా పత్రాలను పారిశుద్ధ్య మిత్ర సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి డీ ఈ ఉపేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి లు మెప్మా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులు గాంధీ విగ్రహానికి వినతి

### సంఘీభావం తెలిపిన సర్పంచ్ ప్రవీణ్ రావు



**పెద్దవంగర, అక్టోబర్ 2, (మనం న్యూస్):** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న నిరవధిక సమ్మెకు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ వడ్డెకొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు సంఘీభావం తెలిపారు, సోమవారం రోజున మండలంలోని వడ్డెకొత్తపల్లి అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించి నల్ల దుస్తులతో నిరసన వ్యక్తం చేశారు,అంగన్వాడి ఉద్యోగస్తులు చేస్తున్న నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా సంఘీభావం తెలిపిన స్థానిక సర్పంచ్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు 26 వేల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో అది అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు, అంగన్వాడి ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కింద ఐదు లక్షల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీ వర్కర్లు గ్రామాలలో నిరంతరం ఏదో ఒక రకంగా ప్రభుత్వ పరంగా పని చేయించుకుంటున్నారు తప్ప వారికి సరైన జీతం ఇవ్వకపోవడం దుర్మార్గమని ఇకనైనా వాళ్ళు చేస్తున్న సేవను గుర్తించి వారి డిమాండ్లను సత్వరమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, యూత్ నాయకులు పాక అనిల్ కుమార్, అంగన్వాడీ సభ్యులు పి.స్వరూప, అంబికా, ఝాన్సీ, సుకన్య, వెంకటలక్ష్మి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గేదెల అపహరణపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కురవి, అక్టోబర్ 02 (మనం న్యూస్):** సీరోలు మండలంలోని కొత్తూరు (సీ) గ్రామానికి చెందిన వీరిశెట్టి వెంకటయ్య కు సంబంధించిన ఆరు శాల్తిల గౌడి గేదలను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి అపహరించకపోయినట్లు సీరోలు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. గత 20 రోజుల క్రితం కురవి మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన రైతు వద్ద రూ. మూడు లక్షల రూపాయల వ్యయం తో ఆరు శాల్తీ ల గౌడు గేదెలను కొనుగోలు చేసినట్లు తెలిపారు . రోజు మాదిరిగానే ఉదయం నుండి సాయంత్రం వరకు పంట క్షేత్రంలో గేదలను మేపుకొని సాయంత్రం తన షెడ్డులో గేదెలను కట్టేయగా గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి టాటా ఏసీ వాహనం ద్వారా గేదెలను అపహరించకపోయినట్లు ఆయన ఫిర్యాదులు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిరోల్ ఎస్సైరమాదేవి తెలిపారు.

# జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో మంత్రి సానుకూలం

## నాయకుల చాటుమాటు పంపకాలేంటి.?

## ఇండ్ల విషయంలో క్లారిటీ ఇవ్వకపోతే కార్యాచరణ ప్రకటిస్తాం

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య

**తొర్రూరు, అక్టోబర్02 (మనం న్యూస్):** తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుల విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించి గతంలో ఇచ్చిన 40 మంది జర్నలిస్టులతో పాటు మరో 15 మందికి ఇస్తానని మంత్రి చెప్పిన మాటలను తుంగలో తొక్కి ఇటీవల గతంలో వెనక్కి తీసుకున్న పట్టాలను నాయకులు చాటుమాటుగా ఎవరి పట్టాలు వారికి ఇవ్వడం ఏమిటని...? తొర్రూరు లో వర్కింగ్ జర్నలిస్టులకు అందజేసే డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో క్లారిటీ ఇవ్వకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు లేదా మూడు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య తెలిపారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందరికీ ఇవ్వాలని ఆలోచనలనే ఉన్నా కూడా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే చెడ్డ పేరు తీసుకువచ్చేలా కొంతమంది నాయకులు ప్రవర్తిస్తున్న తీరు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గుర్తించి పక్షపాత ధోరణి వహిస్తున్న కొంతమంది నాయకులు ఎండగట్టి జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహృదయంతో స్పందించి 40 మందితో పాటు మరో 15 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తానని అర్హులైన వారి పేర్లను ఎంపిక చేయాలని కొంతమంది నాయకులకు సూచిస్తే... ఆ విషయాన్ని పక్కన పెట్టి తమ వారి కోసం తమ బంధువుల కోసం పేర్లను రాయించి అనర్హులకు కూడా అందజేయాలని చాంతాడంత లిస్టు తయారు చేయడంతో ఇంతమందికి ఇవ్వలేము అనే సాకుతో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు కూడా మొండి చేయి చూపడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టు సంఘాల నాయకులు అని చెప్పుకునే వారు తమ బంధువుల కోసం తమ ఊరు వారి కోసం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు విన్నవించుకుంటూ నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సానుకూలంగా స్పందిస్తూ అందరికీ అందజేస్తానని మంత్రి చెప్తుంటే మంత్రిని కూడా పక్కదోవ పట్టించేలా కిందిస్థాయి నాయకులతో జర్నలిస్టు సంఘాల నాయకులు మంతనాలు జరుపుతూ వీరికి వద్దు వారికి వద్దు అంటూ చెబుతూ నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. ఈ విషయంపై మంత్రి జిల్లా కలెక్టర్ స్పందించి తొర్రూరు జర్నలిస్టులకు అందజేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో నిజమైన పేద వర్కింగ్ జర్నలిస్టులకు అందించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# గాంధీజీకి ఘన నివాళి అర్పించిన గ్రామసభ

## మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ సర్పంచ్ ప్రవీణ్ రావు

**పెద్దవంగర, అక్టోబర్ 2, (మనం న్యూస్):** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రవీణ్ రావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్టు గ్రామసభ తీర్మానించడం ఎంతో శుభదాయకమని అన్నారు, గ్రామంలో ప్రజలకు త్రాగడానికి నీరు కరెంటు శానిటైజేషన్, విద్య వైద్యం ఇవన్నీ సక్రమంగా చూసుకున్నప్పుడు మాత్రమే గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామాన్ని ఎవరో వచ్చి అభివృద్ధి చేస్తారనే భావనలో ఉండోవద్దని, కార్యదర్శి,ఎంపీటీసీ, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మరియు ప్రజలందరి సహకారంతో గ్రామం అభివృద్ధి చెంది, జిల్లాస్తాయి అవార్డులను సాధించుకున్నామని ఇది మన అందరి గుర్తింపని అన్నారు, ఇలాంటి అరుదైన అవకాశాలు జిల్లాలో కొన్ని గ్రామపంచాయతీలకే లభించిందని అందులో మనం ఒకటిగా



ఉన్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం. శ్రీనివాస్ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, కేశబోయిన రామరాజు, పల్లె రేణుక మల్లేష్, దుర్గ మంజుల, పంచాయతీ కార్యదర్శి శివరాత్రి మురళి, కోఆప్షన్ సభ్యులు తంగళ్ళపల్లి శేఖరయ్య, పల్లె దావఖాన వైద్యులు నాగరాజు, ఆశా వర్కర్ రజిత, కారోబార్ పరుశరాములు, గ్రామ సీనియర్ నాయకులు ముత్తినేని మల్లయ్య, గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, పాక అనిల్ కుమార్, బండ కొమురయ్య, బారాజు రామ్మూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**మహబూబాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జి వంశీ నాయక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోరిక కిరణ్ సాయి అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య పాల్గొని భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న,మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ నాయక్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్సారీ,జిల్లా ఉపాధ్యక్షులు నీరుటి లక్ష్మి నారాయణ,ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అల్లం గణేష్,ఓబిసి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింట్రాల రాందాస్,దన్నసరి ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న



నాయక్,జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ పిట్టల నవీన్,సీనియర్ నాయకులు ఎండి హరున్,చాంద్, భాస్కర్, అరుణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ భరత్ నాయక్ హసేన్ కార్తీక్ రామ్ కుమార్ కోదండపాణి ఎండి సమీర్ ఫారుక్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని మండలాల నుండి విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయండి

**కురవి, అక్టోబర్ 02 (మనం న్యూస్):** కురవి, సీరోల్ మండలాల్లో తేదీ 04.10.2023 రోజున సుమారు 20 కోట్ల వ్యయంతో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయనున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, కురవి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట లాలయ్య పిలుపునిచ్చారు. అయ్యగారిపల్లి గ్రామంలో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి తండాకు,ప్రతి ఊరికి రోడ్లు వేసిన ఘనత రెడ్యానాయక్ దక్కుతుంది అని అన్నారు. అభివృద్ధి అంటేనే రెడ్యానాయక్ అని కొనియాడారు .ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన రెడ్యానాయక్ గెలవడం ఖాయమని అన్నారు ప్రజల మద్దతు రెడ్యానాయక్ కి సంపూర్ణంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్. బి ఆర్ ఎస్ మండల నాయకులు నూతక్కి నరసింహా రావు,కొనతం విజయ్,బాదావత్ వీరన్న,మూడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

**మరిపెడ అక్టోబర్02 (మనంన్యూస్):** ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ విద్యార్థుల కోసం పాదయాత్రలో జీవియాత్రలు పోరాటాలు చేయడం వలన ప్రభుత్వం స్పందించి ఈరోజు మరిపెడ బీసీ బాయ్స్ బీసీ గరల్స్ హాస్టల్ విద్యార్థులకు కార్పెట్ బెడ్ షీట్స్ నోట్ బుక్స్ ప్లేట్స్ విద్యార్థులకు జిల్లా అధికారి నరసింహ స్వామి ఎస్ఎఫ్ఐ వీరబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది జిల్లా డి బి సి డి ఓ నరసింహస్వామి మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండాలి విద్యార్థులకు మెంటల్ వాటర్ పంపిణీ చేయాలి బ్లీచింగ్ పౌడర్ చల్లాలి హాస్టల్ పర్యావరణం లో విష జ్వరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదు డిబిసిడిఈఓ నరసింహ స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది కాబట్టి విద్యార్థులు ప్రభుత్వ హాస్టల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని నరసింహస్వామి మాట్లాడుతూ అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ జనరల్ నాలెడ్జి మీద దృష్టి పెట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఉమామహేశ్వర్ విద్యార్థులు మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.





# శ్రీ రాఘవ విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు 20 బెంచ్ ల వితరణ

**మరిపెడ, అక్టోబర్ 02(మనం న్యూస్):** మహాత్మా గాంధీ 154 వ జయంతిని పురస్కరించు కొని మరిపెడ పట్టణంలోని శ్రీ రాఘవ విద్యానికేతన్ ఎస్.ఎస్.సి 1996- 97 బ్యాచ్కి చెందిన పూర్వ విద్యార్థులు అక్టోబర్ 2న 154వ గాంధీ జయంతి సందర్భంగా శ్రీ రాఘవ విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు 20 సిమెంట్ బెంచ్ లను చౌరస్తాల వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం వితరణ చేసినారు.ఈ సందర్భంగా వారుశ్రీ రాఘవ విద్యానికేతన్ పాఠశాల ఫౌండర్ కరస్పాండెంట్ కుదురుపాక అబ్బయ్య మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమల వేసి ఘనంగా నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి పాఠశాల ఉపాధ్యాయులు, రాచకొండ. రామచంద్రయ్య ,రేపాల .యాదయ్య ,కాలం.రవీందర్ రెడ్డి, కె. కోటిరెడ్డి, విద్యార్థులు , చలమల. సతీష్ రెడ్డి ,రత్నం. భాస్కర్ ,షేక్ .జానీ తుతుకు.ఉపేందర్,గంగారం. శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు, కరస్పాండెంట్ అబ్బయ్య ఉపాధ్యాయులు, ఆ బ్యాచ్ విద్యార్థులఅందరిని అభినందించారు.



# ఎమ్మెల్యే రెడ్యా నాయక్ విస్తృత పర్యటన

**డోర్నకల్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** డోర్నకల్ మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి తోడేళ్లగూడెం వెన్నారం మన్యగూడెం పెరుమాళ్ళ సంకీసా గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనచేశారు. డోర్నకల్ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికై సుమారు 200 కోట్ల రూపాయలను అభివృద్ధి పనులను ప్రారంభించారు.తోడేళ్లగూడెం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణానికి 50 లక్షల రూపాయలను కేటాయించారుపెరువమాళ్ళ సంకిస శ్రీ సీతారామస్వామి దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధి పనులకై 50 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించి అనంతరం తొడలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో కెసిఆర్ ప్రభుత్వం ఉందని తెలియజేశారు రైతులకు రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, కల్యాణ లక్ష్మి,గృహలక్ష్మి, అనేక పథకాలతో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో మరోమారు డోర్నకల్ ఎమ్మెల్యేగా మరో



మారు గెలిచి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కమలా రామనాథం,మండల అధ్యక్షుడు నున్న రమణ, మాజీ జెడ్పిటిసి గొరెల సత్తిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, వార్డు కౌన్సిలర్ సురేందర్ జైన్, గొల్లచెర్ల సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, మన్నెగూడెం సొసైటీ వైస్ చైర్మన్ మన్మధరావు, డోర్నకల్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ అధ్యక్షుడు వెంకన్న,తోడేళ్లగూడెం సర్పంచ్ పగడాల అంజయ్య, తాళ్లూరి సతీష్, కో ఆప్షన్ సభ్యులు లాల్మియా, సర్పంచ్ రాజు నాయక్,ఎస్టీసెల్ నందా నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గాంధీ 154వ జయంతి వేడుకలు

## – జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన

**కురవి, అక్టోబర్ 02(మనం న్యూస్):** జాతి,పిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడకలను సోమవారం మండల కేంద్రంలోని జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ' సేవ్ జర్నలిజం ' అనే నినాదంతో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టియు డబ్ల్యుజే (ఐజేయూ) జర్నలిస్టుల సంఘం జిల్లా దాడుల కమిటీ కోకన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల అధ్యక్షులు గుంటి సురేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇంటి స్థలాలతోపాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల మస్యలపై హామీలిచ్చి ఏండ్లు గడుస్తున్న పరిష్కరించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల జాప్యం తగదని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్ రావు,మండల కార్యదర్శి ప్రమోద్ నాయక్, వీరన్న,బాలు నాయక్ , వెంకట్ రెడ్డి, నరసయ్య , గణేష్ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## ఐజేయూ ఆధ్వర్యంలో నిరసన : –గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

**మరిపెడ అక్టోబర్ 02(మనం న్యూస్):**జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2 ని జర్నలిస్టుల డిమాండ్ డే గా నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలంటూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టియుడబ్ల్యూజె రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా కమిటి ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆందోళన, నిరసన కార్యక్రమాన్నీ చేపట్టి గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా మాట్లాడారు.దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని,మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్దరించాలని,జర్నలిస్టులకు ఇంటి స్థలాలు,డబుల్



బెడ్రమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు గందశిరి రవి, సహాయ కార్యదర్శి లచ్చన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్,కోశాధికారి చంద్ర శేఖర్,ఉపాధ్యక్షులు గోవర్ధన్,తిరుమల రావు, కార్యవర్గ సభ్యులు వేణు అశోక్, షానవ్వాజ్, శ్రీను, నాగరాజు, శ్రీకుమార్ నాయక్, బోడపట్ల వెంకన్న, ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు. ఆర్యవైశ్యులు మద్దతు తెలిపారు

# వైద్యం వికటించి గర్భిణీ మృతి

## ఠాగూర్ సినిమాను తలపించిన డాక్టర్ తీరు

**తొర్రూర్, అక్టోబర్ 02( మనం న్యూస్):** తొరూర్ పట్టణ కేంద్రంలోని పద్మావతి నర్సింగ్ హోమ్ (డాక్టర్ యాదగిరి రెడ్డి హాస్పిటల్) కు పురిటి నొప్పులతో హాస్పటల్ కు వచ్చిన పెద్ద దుబ్బ తండాకు చెందిన గుగులోతు సంధ్య (24) వైద్యం వికటించి మృతి చెందింది.సదర్ డాక్టరు పేషెంట్ భర్తను పిలిచి సీరియస్ గా ఉందని పెద్ద హాస్పిటల్కు తీసుకెళ్లాలని తెలుపగా వెంటనే వరంగల్ లో ఓ ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకెళ్లారు. తొర్రూర్ లోనే చనిపోయిన బాడీని అంబులెన్స్ లో తీసుకు వెళ్లి డ్రామాలు ఆడారని అక్కడ తేల్చడంతో జన్మించిన పాపకు దిక్కు ఎవరని హాస్పిటల్ వద్ద గిరిజనులు ఆందోళన చేశారు. డాక్టర్ అందుబాటులో లేకుండా పరారైనట్టు తెలిసింది. సాయంత్రం వరకు డెడ్ బాడీని తొర్రూర్ హాస్పిటల్ లోనె ఉంచగా కొంత పరిహారం ఇస్తామని మధ్యవర్తిలతో తెలపడంతో బాడీని తన సొంత గ్రామానికి తీసుకెళ్లారు. ఇదంతా తెలుసుకున్న అనంతరం తండావాసులు ఠాగూర్ సినిమాను తలపించేలా డాక్టర్ లా ఉన్నాడని ముక్కున వేలేసుకున్నారు.



# 2వ రోజు అంగన్వాడీలు మోకాళ్ళపై కూర్చొని నిరసన..

## –గాంధీ చిత్రపటానికి వినతి

**దంతాలపల్లి, అక్టోబర్ 02(మనం న్యూస్) :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న నిరవధిక సమ్మెకలో భాగంగా, సోమవారం రోజున అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని మోకాళ్ళ పై నిరసన వ్యక్తం చేస్తూ గాంధీ చిత్రపటానికి వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా అంగన్వాడీల సంఘము మండల అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు 26 వేల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో అది అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు, అంగన్వాడి ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కింద ఐదు లక్షల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీ వర్కర్లు గ్రామాలలో నిరంతరం ఏదో ఒక రకంగా ప్రభుత్వ పరంగా పని చేయించుకుంటున్నారు తప్ప వారికి సరైన జీతం ఇవ్వకపోవడం దుర్మార్గమని ఇకనైనా వాళ్ళు చేస్తున్న సేవను గుర్తించి వారి డిమాండ్లను సత్వరమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు, అంగన్వాడీ సంఘము అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు, మాంగమ్మ, మంజుల, శాంత, పంతం వెంకట లక్ష్మి, ఉపేంద్ర,విజయ జ్యోతి,మురగుండ్ల స్వరూప, మీరా పాల్గొనారు





# వేములపల్లిలో సిసి రోడ్ పనులు ప్రారంభం..

**దంతాలపల్లి, అక్టోబర్02 (మనం న్యూస్):** మండలం లోని వేములపల్లి గ్రామం లో సోమవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ నాగిరెడ్డి వసంత, గ్రామ బిఆర్యస్ అధ్యక్షుడు గుమ్మడవెల్లి ఉప్పలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వాట్లడుతూ డోర్నకల్ శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ గ్రామల అబివృద్ధి కోసం నిర్విరామంగా పని చేస్తున్నారని అన్నారు . అందులో భాగమే ఈ సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలియ జేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు లో ఉండే గొప్ప నాయకుడు డి యస్ రెడ్యానాయక్ అని అన్నారు,ఈ ఎన్నికల్లో ఆయన ను అధిక మెజార్టీ తో డోర్నకల్ శాసన సభ్యుడి గా గెలుపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సతీష్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు..

## –కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఇవ్వడం హర్షనీయం

**దంతాలపల్లి, అక్టోబర్02(మనం న్యూస్):** ఇటీవలే మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీల రాష్ట్ర కార్యదర్శి కొమ్మినేని సతీష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ రూరల్ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళిలు మాట్లాడుతూ పార్టీకోసం నిరంతరం కష్టించే సతీష్ ను గుర్తించి జిల్లాలో కీలక పదవి కల్పించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈకార్యక్రమంలో నిదనపురం గ్రామపార్టీ అధ్యక్షుడు జెటంగి బుచ్చయ్య, నర్సింహులపేట యూత్ మండల అధ్యక్షుడు చిర్ర సతీష్, ప్రసన్న, మధు, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడిగా సురేష్ పునర్నియామకం

## –దంతాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడుగా రొయ్యాల సురేష్

**దంతాలపల్లి అక్టోబర్02(మనం న్యూస్):** మండలం దంతాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా రొయ్యాల సురేష్ ను పునర్నియామకం చేసినట్లు భారత రాష్ట్ర సమితి దంతాలపల్లి మండల అధ్యక్షుడు ధర్మారపూ వేణు ఒక ప్రకటనలో తెలియ జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పార్టీ నీయవమాలకు విరుద్ధంగా పనిచేశారని,పక్కకు పెట్టినట్లు తెలిపారు,ప్రస్తుతం పార్టీ కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేస్తు,పార్టీ నియమాల ప్రకారంగా నడుచుకుంటు డడం తో తిరిగి దంతాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడుగా నియామకం చేస్తున్నట్లు తెలియజేసారు

